



# విజయభాను






విశాఖపట్నం, శనివారం 28-07-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 301 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఇరు దేశాల స్నేహం
# బలమైనది

- బ్రిక్స్ సమావేశంలో నరేంద్ర మోదీ- వ్లాదిమిర్ పుతిన్
- రష్యా అధ్యక్షుడితో నరేంద్ర మోదీ భేటి



జోహన్నెస్‌బర్గ్: రష్యాతో తమ బంధం ఎంతో విలువైనదని, భారత్-రష్యా దేశాలు బహుళ రంగాల్లో కలిసి పనిచేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ ట్విటర్‌లో తెలిపారు. బ్రిక్స్ సమావేశాల్లో భాగంగా రెండు రోజుల పర్యట నకు మోదీ దక్షిణాఫ్రికా వెళ్లిన విషయం తెలిసిందే. సమావేశంలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో శుక్రవారం భేటి అయ్యారు. రష్యాతో మాకు మంచి అనుబంధం ఉంది. విభిన్న రంగాల్లో మా స్నేహం కొనసాగుతుంది. బహుళ రంగాల్లో రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించామని అంటూ మోదీ ట్వీట్ చేశారు. ఇరు దేశాల నేతల ప్రస్తుత పరిస్థితులపై సమగ్రంగా చర్చించినట్లు విదేశాంగ ప్రతినిధి రావీష్ కూమార్ ట్విటర్‌లో తెలిపారు. రెండు దేశాల మధ్య వాణిజ్య, పెట్టుబడి, శక్తి, రక్షణ మరియు పర్యాటక రంగం వంటి అంశాలపై లోతుగా చర్చించినట్లు పేర్కొన్నారు. గత మేలో సోచిలో భేటి అయిన ఇద్దరు నేతలు రష్యా, భారత్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు జరిపిన విషయం తెలిసిందే. కాగా ప్రపంచ జనాభాలో 40 శాతం ఉన్న బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా దేశాలు పరస్పర సహకారం కొరకు 2009లో బ్రిక్స్ గా ఏర్పడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం బ్రిక్స్ పదో శిఖరాగ్ర సమావేశాలకు దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్ నగరం ఆతిథ్యం ఇస్తోంది.

## అబ్దుల్ కలాంకు యావద్భారత నివాళి



న్యూఢిల్లీ : దివంగత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ అంతరిక్ష శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాంకు దేశ ప్రజానీకం నివాళులర్పించింది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్.. అబ్దుల్ కలాంకు నివాళులర్పించారు. ఈ మేరకు కలాం ఫోటోను కేటీఆర్ ట్వీట్ చేశారు.

ప్రజల రాష్ట్రపతిగా పేరొందిన అబ్దుల్ కలాం..

తరువాయి 2లో..

## యువతే మా పార్టీకి ఇంధనం

### పార్టీలో పలువురి చేరిక

### జనసేన అధినేత పవన్ కల్యాణ్

భీమవరం: యువతే తమ పార్టీకి ఇంధనం అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పర్యటనలో ఉన్న ఆయన సమక్షంలో శుక్రవారం భీమవరంలోని నిర్మలాదేవి ఫంక్షన్ హాలులో నరసాపురం, నిడదవోలు, తణుకు ప్రాంతాలకు చెందిన పలువురు సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ ఆయన పార్టీ కండువా కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం పవన్ మాట్లాడుతూ.. సమాజంలో సరికొత్త రాజకీయ మార్పు తీసుకొస్తానని నమ్మి తన పార్టీలో చేరిన అందరికీ స్వాగతం పలుకుతున్నానన్నారు. యువతే తమ పార్టీకి ఇంధనమని, వారి శక్తికి స్థానిక నాయకుల

తరువాయి 2లో..

## దేశవ్యాప్తంగా గురుపౌర్ణమి వేడుకలు

హైదరాబాద్ : గురువును బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడుగా పూజించే సమాజం మనది. అజ్ఞాన అంధకారాలను పారద్రోలి విజ్ఞాన, వికాసాల వైపు మనిషిని నడిపించే మహోన్నత వ్యక్తి గురువు. ఆషాఢ మాసంలో వచ్చే పౌర్ణమిని గురుపౌర్ణిమ లేదా వ్యాస పౌర్ణమిగా హిందువులు జరుపుకుంటారు. వేదాలను రచించిన వ్యాసుడు జన్మించిన రోజు ఇది.

జగతిని జాగృతపరిచిన దత్తాత్రేయుడు, రాఘవేంద్రుడు, సాయినాథుడు ఇలా ఎందరో గురుదేవుళ్లను ఈ గురుపూర్ణిమ పర్వదినాన కొలవడం ఆనవాయితీ.

అలాంటి వారిలో శ్రద్ధ, సబూరీ దివ్యమంత్రాలను ప్రబోధించిన సద్గురు షిరిడి సాయి అగ్రగణ్యుడు. సాక్షాత్తు దత్తాత్రేయుడి అంశగా బాబా పూజలు

తరువాయి 2లో..

## టీడీపీది ఎప్పుడూ సరైన దారే

- యూటర్న్ తీసుకున్నది తెదేపా కాదు
- భాజపానే యూటర్న్ తీసుకుంది
- మీరిచ్చిన హామీలు మీరే మర్చిపోతే ఎలా?
- పార్లమెంటులో పోరాటానికి ప్రశంసలు వస్తున్నాయి



అమరావతి: విభజన హామీల విషయంలో భాజపానే యూటర్న్ తీసుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తమది ఎప్పుడూ సరైన దారేనని అన్నారు. ఏపీకి ఇచ్చిన రూ.350 కోట్లు వెనక్కి తీసుకోవడం, మేనిఫెస్టోలో చెప్పింది చేయకపోవడం, పదేళ్ల హోదా ఇస్తామని చెప్పి... ఇప్పుడు కుదరదని చెప్పడం.. ఇవన్నీ

తరువాయి 2లో..

## కరుణానిధి ఆరోగ్యం కాస్త మెరుగు

### పరామర్శించిన రాజకీయ, సినీ ప్రముఖులు

చెన్నై: తీవ్ర అస్వస్థతకు గురై చెన్నైలోని తన నివాసంలోనే చికిత్సపొందుతున్న డీఎంకే అధినేత,

తరువాయి 2లో..




ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వము

హెపటైటిస్ రహిత భారతదేశము కొరకు మనమంతా పాటుపడదాం

ప్రపంచ హెపటైటిస్ దినోత్సవము
28 జూలై, 2018

తెలుసుకోండి నివారించండి హెపటైటిస్

- హెపటైటిస్ బి మరియు సి కొరకు పరీక్ష & చికిత్స
- చికిత్స చేయనిచో కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది


ఎవరైనా ప్రమాదములో పడవచ్చు

- కలుషిత ఆహారము & నీరు తీసుకొనుట
- సురక్షితము కాని ఇంజెక్షన్ తీసుకొనుట మరియు డ్రగ్ ఇంజెక్షన్ వినియోగము
- సురక్షితము కాని సంభోగము
- గర్భవతుల నుంచి శిశువులకు ప్రసారమగుట

ఇపుడు చర్య తీసుకోండి

- చేతులు బాగా శుభ్రం చేసుకోండి
- సేవించే ముందు ఆహారము వండండి మరియు నీటిని మరిగించండి.
- లైసెన్సు పొందిన బ్లడ్ బ్యాంకుల నుంచి మాత్రమే రక్తమును మరియు ఉత్పత్తులను వాడండి
- సిరంజిల సూదులు, రేజర్ బ్లేడ్లు తదితరములను పంచుకోకండి
- సురక్షిత సంభోగములు పాల్గొనండి, కండోమ్‌లు వాడండి
- మీ శిశువు పెట్టినపుడు హెపటైటిస్ బి టీకా వేయించండి

ప్రారంభం
జాతీయ వైరల్ హెపటైటిస్ నియంత్రణ కార్యక్రమము




davp 17102/13/0031/1819

ప్రారంభించు వారు

జగత్ ప్రకాష్ నడ్డా
కేంద్ర ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖా మంత్రి

విశిష్ట అతిధులు

అశ్విని కుమార్ చౌబే
ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖా సహాయ మంత్రి

మనోజ్ సిన్హా
సమాచారము (ఐసీ) మరియు రైల్వేల శాఖా సహాయ మంత్రి

అనుప్రియ పటేల్
ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖా సహాయ మంత్రి

స్థలం:
విజ్ఞాన్ భవన్, న్యూఢిల్లీ | 28 జూలై, 2018 ఉ.11.00 గ.లకు

www.mohfw.nic.in | www.mygov.in | www.pmindia.gov.in | YouTube mohfwindia | @MoHFW_INDIA

## గ్రహణం సందర్బంగా అప్పన్న ఆలయం మూసివేత



సింహాచలం : గ్రహణం పురస్కహరించుకొని సింహాద్రి నాథుని ఆలయంలో శుక్రవారం మద్యాన్నం 1 గం ల వరకు మాత్రమే భక్తుల కు దర్శనభాగ్యం కల్పించారు.

అనంతరం వైదికులు అర్చకస్వాములు ఢిల్లీ విజయం , పవళింపుసేవ , కవాటా బంధన సేవలు జరిపి ఆలయ తలుపులు మూసివేశారు. తిరిగి శనివారం ఉదయం సంప్రోక్షణ కార్యక్రమముల అనంతరం భక్తులకు తిరిగి ఉదయం 8 గం లకు స్వామి దర్శనములు లభిస్తాయని ఆధికారులు తెలిపారు

## సానుకూల దృక్పథంతోనే అభివృద్ధి సాధ్యం

విజయనగరం : ప్రంతి ఉద్యోగి వృత్తిపరమైన నిబద్ధతను కలిగివుండి సానుకూల దృక్పదం ప్రదర్శిస్తూ ధైర్యాన్ని, ఉత్సాహాన్ని, వృత్తిపై గౌరవాన్ని పెంపొందించుకొని పనిచేస్తే ఆర్టీసీ సంస్థ లాభాలబాటలో పయనించడమే కాకుండా, దీనివల్ల ఉద్యోగికి ఆత్మసంతృప్తి కూడా లభిస్తుందని ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ ఎన్.వి.ఎస్. సూర్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక వి.టి.అగ్రహారంలో గల ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీలో జరుగుతున్న ముడురోజుల వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జరిగిన 'మూర్తిమత్వ అభివృద్ధి-అనుకూల దృక్పథం-ఒత్తిడి నిర్వహణ' అనే అంశంపై జరిగిన సదస్సులో మాట్లాడుతూ డాక్టర్ సూర్యనారాయణ ప్రజలకు సేవ చేయడమే ప్రధమ కర్తవ్యంగా భావించి ఉద్యోగ కార్యకలాపాలు నిర్వహించాలని, వృత్తిపరమైన విషయాలను మరొక్కసారి జ్ఞప్తికి తెచ్చే వృత్యంతర శిక్షణా కార్యక్రమాలు వల్ల ఉద్యోగులలో పనిమీద శ్రద్ధ పెరిగి సానుకూల ఫలితాలను సాదించవచ్చునని అన్నారు. వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకొని, పనిపై శ్రద్ధతో, మంచి పోటీతత్వంతో కృసి చేయాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు. జోనల్ శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ జి.వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన

ఈ సదస్సులో సూపరింటెండెంట్ వై.వి.వి.జి.రాజు, వివిధ డిపోలకు చెందిన సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

### సమస్యలు ప్రస్తావించే ప్రజలపై

## అధికార పార్టీ నాయకులు దాడులు దారుణం



విజయనగరం : సమస్యలు ప్రస్తావించే ప్రజలపై అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు దాడులు చేయడం పరిపాటిగా మారి పోయిందని ఇటువంటి దౌర్జన్యాలు సహించరానివని గురువారం పార్వతీపురంలో జరిగిన వార్డు దర్శిని కార్యక్రమంలో సమస్య తెలియ జేసిన సామాన్య వ్యక్తిపై అధికార పార్టీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్‌తో పాటు అతని అనుచరులు సహనం కోల్పోయి దాడిచేసిన ఘటనను ఉద్దేశించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) హెచ్చరించారు.

శుక్రవారం స్థానిక సత్యాకార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్వతీపురం పట్టణంలో ఒక వార్డులో జరిగిన వార్డుదర్శిని కార్యక్రమంలో వార్డునకు చెందిన ఒక వ్యక్తి తరచూ కుళాయి గుండా బురదనీరు వస్తుందని ఆనీటిని చూపించినందుకు ఎమ్మెల్సీ జగదీష్ దాడిచేసి కొట్టడం వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు. పార్వతీపురం పురపాలక సంఘంలో జగదీష్, ఆయన సతీమణి మున్సిపల్ చైర్‌పర్సన్‌ల అవినీతికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని స్వంత పార్టీ కౌన్సిలర్లే ఆమద్య దీనిపై సమావేశాలు బహిష్కరించిన సంగతిని ఆయన గుర్తు చేశారు.ప్రజాసమస్యలు పరిష్కరించే సామర్థ్యం లేక పోతే ప్రజలపై దాడులు మాని జగదీష్ తన ఇంటిలో కూర్చోవాలని శ్రీనివాసరావు సలహా ఇచ్చారు. నాలుగేళ్ల తెలుగుదేశం పాలన అవినీతి మయమని చంద్రబాబునాయుడు మాత్రం అవినీతి రహిత పాలనంటారని ఆయన ఎద్దేవా చేశారు. అధికార పార్టీకి పెద్దగా వ్యవహరించే పార్లమెంటు సభ్యులు అశోక్‌గజపతిరాజుకు తన పార్టీ నాయకులు చేస్తున్న దాడులు, దౌర్జన్యాలు, భూదందాలు, ఇసుక అక్రమాలు నియంత్రిం చలేని స్థితిలో అశోక్‌గజపతిరాజు ఉన్నారంటే వీటన్నింటిని ఆయన ప్రోత్సహిస్తున్నట్లే గదా అని ఆయన అభిప్రాయపడ్డారు. భోగాపురం విమానాశ్రయం విషయంలో కూడా అశోక్ గజపతిరాజు కూడా న్యాయం చేయలేక పోయారని విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీనాయకులు చనమల్ల వెంకటరమణ, అంబళ్ల శ్రీరాములునాయుడు, పిళ్ళా విజయకుమార్, కెవి.సూర్యనారా యణరాజు, అవనాపు విక్రమ్, సూరిబాబురాజు, శ్రీనివాసకుమార్, ఎమ్.ఎల్.ఎన్.రాజు, పిన్నింటి చంద్రమౌళి, ముల్లు త్రినాధ్, పిలకా శ్రీను, పిళ్లా రామకృష్ణ, సంచాన శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

### నేడు

## చిలకలగెడ్డ గ్రామంలో గ్రామదర్శిని

అనంతగిరి : మండలంలోని చిలకలగెడ్డ పంచాయతీ చిలకలగెడ్డ గ్రామంలో శుక్రవారం జరుగు గ్రామదర్శిని ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రారంభించిన సందర్భంగా నేడు చిలకలగెడ్డ పంచాయతీలో జరుగు కార్యక్రమమునకు మన శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కిడారి సర్వేశ్వరరావు ముఖ్య అథిదిగా హాజరవుతున్నారు.

కనుక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులందరూ హాజరుకావలసిందిగా అనంతగిరి ఎంపీపీ గుజ్జెలపైడితల్లి ఒక ప్రకటనలో తెలిపారు.

## సాధికార మిత్రులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్

విజయనగరం : సాదికార మిత్రులతో ముఖ్యమంంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో విజయనగరం మండలం జొన్నవలస గ్రామం నుంచి బి.కృష్ణవేణిసాధికార మిత్ర ముఖ్యమంత్రితో మాట్లాడడం జరి గింది. తాను 35 గ్రామాలను చూస్తానని, మొత్తం 128 మంది సభ్యులు ఉన్నారని, ఆ కుటుంబాలలో ఒకరికి పెన్షన్ ఇప్పిం చడం జరిగిందన్నారు. ఏడుగురికి స్కాలర్‌షిప్‌లు ఇప్పించడం జరిగిందని, ఒకరికి చంద్రన్న పెళ్లికానుకను ఇప్పించడం జరిగిందన్నారు. అందరు మహిళలను ఎస్‌హెచ్‌జి సభ్యులుగా చేర్పించడం జరిగిందని 35 కుటుంబాల్లో 12 కుటుంబాలకు ఆదాయం రూ.10వేలు వచ్చే విధంగా చేయడం జరిగిందని ఆమె ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యమంత్రి చాలా బాగా మాట్లాడారని ఆమెను అభినందించారు.

## మీ సేవ సెంటర్ పెట్టుకొనుటకు దరఖాస్తులు ఆహ్వానం

### - ప్రత్యేక ఉప కలెక్టర్ శ్రీలత

విజయనగరం : ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం మీసేవ సెంటర్ లేని గ్రామ పంచాయతీలో మీసేవ సెంటర్ పెట్టుకొనుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కే.ఆర్.ఆర్.సి. ప్రత్యేక ఉప కలెక్టర్ ఆర్. శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులై, సదరు గ్రామ పంచాయతి నివాసి అయి ఉండాలన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం, సర్టిఫికెట్ కలిగి వుండి జిల్లా యాజమాన్యం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అర్హత మరియు ఆసక్తి గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఖాళీ ఉన్న గ్రామ పంచాయతీల పూర్తి సమాచారం జిల్లా వెబ్ సైట్ vizianagaram.nic.in లో పొందుపరచటం జరిగిందని, ఆ సమాచారం ప్రకారం ఖజా.ఎవవవఖు.స్రశీజ.ఱఅ వెబ్ సైట్ లో ఆగష్టు 3వ తేదీ లోగ శిఅశ్రీఱఅవ లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

### పేదలకు

## బట్టలు పంపిణీ



అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ విశాఖ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, సుమారు 500 మంది పేదలకు బట్టలు, దుప్పట్లు , బియ్యం, ఆయన చేతులు మీదుగా ఆయన అభిమానులు పంపిణీ చేసారు. అలాగే ఎన్టీఆర్ ఆసుపత్రిలో పార్టీ పట్టణ శాఖ కార్యదర్శి కోట్ని రామకృష్ణ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్లు పంపిణీ చేశారు.

**మొదటి పేజీ తరువాయి**

## అబ్దుల్ కలాంకు యావద్భారత నివాళి

2015, జులై 27న గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన విషయం విదితమే. 2002-2007 మధ్యకాలంలో 11వ రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం దేశానికి సేవలందించారు. కలాం రాసిన పుస్తకాలను చదివి చాలా మంది ఆయనను ఆదర్శంగా తీసుకున్నారు. షిల్లాంగ్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సెంటర్‌లో ప్రసంగిస్తుండగా అబ్దుల్ కలాం కుప్పకూలిన విషయం తెలిసిందే.

## టీడీపీది ఎప్పుడూ సరైన దారే

యూటర్న్ కాదా? అని ప్రశ్నించారు. దిల్లీ-ముంబై కారిడార్‌పై శ్రద్ధ చూపిస్తున్న కేంద్రం.. విశాఖ-చెన్నై కారిడార్‌ను గాలికొదిలేస్తోందని, గుజరాత్‌లోని ధొలెరా నగరానికి పుష్కలంగా నిధులిచ్చి అమరావతికి అన్యాయం చేయడం వంటివి యూటర్న్ కాక మరేంటని ప్రశ్నించారు.

తెదేపా ఎంపీల పోరాటంపై ప్రజల్లో ప్రశంసలు

పార్టీ ఎంపీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్లమెంటులో తెదేపా ఎంపీల పోరాటంపై ప్రజల్లో ప్రశంసలు వచ్చాయ న్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయాన్ని ఎంపీలు అత్యున్నత చట్టసభల్లో ఎండగట్టారని.. తమకు అప్పగించిన బాధ్యతను పకడ్బందీగా నిర్వర్తించారని కొనియాడారు. పార్లమెంటులో ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శూన్యగంట, ప్రశ్నోత్తరాలు, స్వల్పకాలిక చర్చల్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని వివరించాలని దిశానిర్దేశం చేశారు.

**కేంద్రం ఒంటెద్దు పోకడలకు పాల్పడుతోంది**

కేంద్రం ఒంటెద్దు పోకడలకు పాల్పడుతోందని చంద్రబాబు ధ్వజమెత్తారు. భాజపా అవకాశవాద రాజకీయాలను ఎండగట్టారు. ఇదే పోరాటాన్ని ఇకపై కూడా కొనసాగించాలని సూచించారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. భాజపా చేసిన అన్యాయాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కేంద్రం ఏపీ పునర్విభజన చట్టాన్ని అమలు చేయడం లేదన్న విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. వరుసగా మూడు రోజులు సెలవులు వచ్చాయి కాబట్టి ప్రజాక్షేత్రంలో కేంద్రం చర్యలను ఎండగట్టాలని తెలిపారు. ఒంగోలులో ధర్మపోరాట సభకు ఎంపీలందరూ హాజరుకావాలని ఆదేశించారు. ఎంపీలు చేసిన పోరాటానికి ప్రజా స్పందన గమనించి భవిష్యత్ పోరాటానికి మరింత ఉత్తేజితులు కావాలని దిశానిర్దేశం చేశారు. తెదేపాను దెబ్బతీయడానికి మూడు పార్టీలు లాలూచీ పడి కుట్రలు చేస్తున్నాయని చంద్రబాబు మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ పోరాటం పెంచినప్పుడల్లా లాలూచీ పరులతో పోటీ కార్యక్రమాలు పెట్టిస్తారా? అని ప్రశ్నించారు. ఒంగోలు ధర్మపోరాట సభ రోజే మరోచోట పోటీ దీక్షలు చేస్తున్నారని... దీన్ని బట్టే భాజపా, వైకాపా, జనసేన పార్టీల లాలూచీ తెలుస్తోందని.. దీన్ని ప్రజలు గమనిస్తున్నారని చంద్రబాబు అన్నారు.

## దేశవ్యాప్తంగా గురుపౌర్ణమి వేడుకలు



సత్యవాక్కులతో భక్తజనులను చైతన్యపరిచిన సాయిదేవుడి స్థిర నివాసం షిరిడి. మహారాష్ట్రలోని ఈ దివ్యధామం సాయి పాద స్పర్శతో మహిమాన్వితమైంది. ఈ షిరిడి దివ్యక్షేత్రంలో గురుపూర్ణిమ ప్రత్యేక పూజలు అత్యంతవైభవంగా ఆరంభమయ్యాయి. షిరిడితోపాటు తెలుగురాష్ట్రాల్లో గురుపౌర్ణమి వేడుకలు ప్రారంభమయ్యాయి. భక్తులు ఆలయాలకు తరలివెళ్లి సాయిబాబాను దర్శించు కుంటున్నారు. దీంతో సాయిబాబా ఆలయాలన్నీ కిటకిటలాడుతున్నాయి.

## కరుణానిధి ఆరోగ్యం కాస్త మెరుగు



తమిళనాడు మాజీ సీఎం కరుణానిధి ఆరోగ్యం కాస్త మెరుగుపడిందని ఆయన కుమారుడు స్టాలిన్ తెలిపారు. ఆయనకు జ్వరం, ఇన్‌ఫెక్షన్ తగ్గిందని వెల్లడించారు. త్వరలోనే పూర్తిగా నయమవుతుందని అభిప్రాయపడ్డారు.

మరోవైపు కరుణానిధిని పరామర్శించేందుకు రాజకీయ, సినీ ప్రముఖులు ఆయన ఇంటికి తరలివస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ స్టాలిన్‌కు ఫోన్ చేసి కరుణ ఆరోగ్యంపై ఆరా తీశారు. డీఎంకే సీనియర్ నేత అణ్బెలగన్, కేంద్రమాజీ మంత్రి రాజా, ఎండీఎంకే అధినేత వైగో కరుణానిధి ఇంటికి వచ్చి ఆయన ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు స్టాలిన్‌కు ఫోన్ చేసి కరుణానిధి ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

94 ఏళ్ల కరుణానిధి గత కొంతకాలంగా వయస్సు రీత్యా ఎదురయ్యే అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా.. గురువారం నుంచి అవి కాస్త తీవ్రమయ్యాయి. అప్పటి నుంచి ఆయనకు ఇంట్లోనే కావేరీ ఆస్పత్రి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కరుణానిధి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ఆయన అభిమానులు చెన్నైలోని నివాసం వద్దకు భారీగా చేరుకుంటున్నారు.

## శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామికి సంక్షేమ హోమం

భీమునిపట్నం : కృష్ణా కోలనిలో ఉన్న కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి పర్వదినం సందర్భంగా సంక్షేమహోమం జరిగింది. అనంతరం స్వామివారికి పంచామృతం అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులకు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. వచ్చిన వారికి తీర్థ ప్రసాదాలు,పంపిణి చేశారు. అనంతరం అన్నసమారాదన కార్యక్రమం జరిగింది దేవాలయం గౌరవ అధ్యక్షులు రేలంగి. వెంకట అప్పల నర సయ్య, అద్యక్షులు గాడు.అప్పలనాయుడు, చిన్నికుమారి లక్ష్మి ప్రధాన కార్యదర్శి గొరపల్లి.సన్యాసిరావు, కోశాదికారి. ఆదిమూలం నాగరాజు కంటుబుక్త ముత్యాలరావు,కేబుల్ రామకృష్ణ చందు మొకర.శంకర్, గాడు ఆనంద్ ,తదితరులు పాల్గొన్నారు. దేవాలయంలో అన్నదాన కార్యక్రమంకు కూన సావిత్రమ్మ జ్ఞాపకార్థం కూన రామకృష్ణ లక్షా ఆరు వేలు విరాళం ఇచ్చారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

Tender Notice No.07/2018-19/EE(PL&C)/GVMC, Dt:27-07-2018

| | | |
|---|---|---|
| 01 | Number of Works | : 11 Nos (Eleven) |
| 02 | Value of Works (ECV) | Rs.156.41 Lakhs |
| 03 | Down Loading Starting Date | 27-07-2018 @ 02.00 PM |
| 04 | Down Loading End Date | 10-08-2018 @ 02.30 PM |
| 05 | Last date of Submission of bid | 10-08-2018 @ 03.00 PM |
| 06 | Date of opening Tenders | : 10-08-2018 @ 03.30 PM |

Further details at: http://www.apeprocurement.gov.in

O/o the Superintending Engineer (PL&C), GVMC

Sd/-xxx For Commissioner GVMC

### నేటి నుంచి

## గడప గడపకు జనసేన



అనకాపల్లి : జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు గాను శనివారం నుంచి గడప గడపకూ జనసేన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం తెలిపారు.

జనసేన కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ సభ్యత్వ నమోదు పెంపొందించేలా తమ కార్యక్రమం సాగుతుందని తెలిపారు. జనసేన పార్టీని అభిమానించే ప్రతి ఒక్కరూ పార్టీలో చేరాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

అనంతరం పర్యటనకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దూలంగోపి గోపి, భరనికాన రాము, వాకాడ మదన్, ఎ. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యవతే మా పార్టీకి ఇంధనం



అనుభవం తోడైతే రాష్ట్రంలో జనసేన బలంగా పాతుకుపోతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాన్ని 40 ఏళ్లు కాంగ్రెస్, 20 ఏళ్ల పాటు తెదేపా పాలించాయని, ఈ సారి జనసేనకు అవకాశం ఇవ్వాలని కోరారు.

**మాది ప్రశ్నించే పార్టీ మాత్రమే కాదు..**

రాజకీయాన్ని బాధ్యతతో చేస్తానని చెప్పారు. దోపిడీ, లంచగొండితనం లేకుండా వ్యవస్థను ప్రక్షాళన చేసి రాజకీయాల్లో జవాబుదారీతనం తీసుకొస్తామన్నారు. ఓటు విలువ నాటుకోడి పెట్ట విలువలాగా తయారైందని ఆవేదన వ్యక్తంచేశారు. మార్పు ఒక్క పూటలో రాదని, ఆశయం, సహనం ఉండాలని సూచించారు. జనసేన ప్రశ్నించే పార్టీ మాత్రమే కాదని పాలించే పార్టీ అన్నారు. సీఎంని చేస్తేనే సమస్యను పరిష్కరిస్తానని చెప్పబోనని, ఓట్లు వేసినా, వేయకపోయినా సమస్యలపై పోరాడతానని పవన్ స్పష్టంచేశారు.

## సికిల్‌సెల్ ఎనిమియా రోగులకు మందులు, పోషకాహారం అందించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం



విశాఖపట్నంః విశాఖ ఏజెన్సీలో విస్తరిస్తున్న ప్రాణాంతకమైన సికిల్‌సెల్ ఎనిమియా, తలసేమియా వ్యాధుల నియంత్రణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఏజెన్సీ 11 మండలాల్లో సికిల్‌సెల్ వ్యాధితో బాధపడుతున్న 576 మంది విద్యార్థులకు అదనపు పోషకాహారం, మందులు అందజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం శుక్రవారం నాడొక ప్రకటనలో పేర్కొన్నారు. సికిల్‌సెల్, తలసేమియాతో బాధపడుతున్న రోగులకు అవసరమైన రక్తం ఎక్కించడానికి ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వాస్పత్రుల్లో రక్తనిల్వలు పెంచాలని కోరారు. ఏజెన్సీ వ్యాపితంగా వ్యాధినిర్ధారణకు వైద్యశిబిరాలు నిర్వహించాలన్నారు. అందుకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలన్నారు. ఈ వ్యాధులను అరికట్టేందుకు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు. గిరిజనోద్ధరణపై మాట్లాడుతున్న చంద్రబాబుకు గిరిజనుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి వున్నా తక్షణమే వైద్యశిబిరాలు నిర్వహించి మందులు, పోషకాహారం అందించేందుకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## విశాఖ బీచ్‌లో కార్గిల్ దివస్ వేడుకలు




విశాఖపట్నం : విశాఖ జనతా యువమోర్చ అధ్యక్షులు కులపాక చంద్రశేఖర్ అధ్వర్యంలో కార్గిల్ విజయ దివస్ కార్యక్రమం విశాఖబీచ్ విక్టరీ సింబల్ వద్ద ఘనంగా జరిగింది.

ముఖ్య అతిదులుగా ఉత్తరాంధ్ర యమ్మెల్సి పివియన్ మాధవ్ గారు,నగర బిజెపి అధ్యక్షులు యమ్.నాగేంద్ర గారు,యువమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి హాజరైనారు ..యమ్మెల్యే మాధవ్ మాట్లాడుతూ కార్గిల్ అమరవీరుల త్యాగం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు..శత్రుసైన్యాలు భారత భూబాగంలోకి చొరబడకుండా ప్రాణాలసైతం తెగించి అసువులు బాసిన కార్గిల్ అమరవీరులను స్మరించుకోవటం ప్రతీ భారతీయుడి బాధ్యత అని తెలిపారు..

నాగేంద్ర మాట్లాడుతూ కార్గిల్ అమరవీరుల త్యాగం భారత యువకులలో దేశభక్తిని పెంచింది అని తెలిపారు..

కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు నరేంద్రప్రకాష్ ప్రకాశరెడ్డి, నగర బిజెపి నాయకులు దుర్గరాజు,గోలి శ్రీనివాస్ ,రవికుమార్, యువమోర్చ నాయకులు పేరి శ్రావణ్,దొడ్డవాసు, ఫణి,అరుణ్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## కేంద్ర హోం మంత్రిని కలిసిన ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య నాగేశ్వరరావు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి. నాగేశ్వరరావు కేంద్ర హోం మంత్రి రాజనాథ్ సింగ్ ను, ఆర్మీచీఫ్ జనరల్ బిపిఎన్ రావత్ రక్షణ శాఖా అధనపు కార్యదర్శి సుభాష్ చంధ్రలను కలిసి ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ కోర్సులను సెంటర్ ఫర్ డిఫెన్స్‌స్టడీస్ ఏర్పాటుపై చర్చించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి రాజనాధ్ సింగ్ ఆంధ్రవిశ్వవిద్యాలయంను త్వరలో సందర్శించనున్నట్లు వెల్లడించారు. ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్ మాట్లాడుతూ యోగా, సైబర్ సెక్యూరిటీ బిగ్ డేటా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లలో రక్షణ శాఖ ఉద్యోగులకు కోర్సులు నిర్వహించాలని కోరారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య జి. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్మీ నావికాదళం, వైమానిక దళ సిబ్బందికి వివిధ డిప్లమోలు, డిగ్రీ, పి.జి మరియు పిహెచ్‌డి కోర్సులను అందిస్తామన్నారు.

త్వరలో ఆర్మీచీఫ్‌తో ఓప్పందం చేసుకుంటామన్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సుభాష్ చంధ్ర , సంయుక్త కార్యదర్శి పి. హరిప్రసాద్‌లు సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ ఏర్పాటుకు సహకరిస్తామన్నారు. ఏయూ ఇ.సి మెంబర్ డాక్టర్ కుమార్ రాజా, ఎడిషనల్ జనరల్ మేనేజర్ , ఏయూ పూర్వ విద్యార్థి సంఘం న్యూఢిల్లీ చాప్టర్ కార్యదర్శి డాక్టర్ షేక్ సులేమాన్, ఏయూ డిఫెన్స్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు సమన్వయకర్త ఉజ్వల కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లో యువకుడి బీభత్సం





కంచరపాలెం : వారాంతం కావడంతో మందుబాబులకు చెక్‌పెట్టేందుకు నగర పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. గురువారం అర్ధరాత్రి నుంచే రద్దీగా ఉండే ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మొత్తం పోలీసులు బృందాలుగా విడిపోయి ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కేసులు నమోదు చేయగా.. కార్లు, బైకులను ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు. అయితే పోలీసుల నుంచి తప్పించుకోవడానికి ఓ యువకుడు మాత్రం నానా హంగామా సృష్టించాడు .ఈ మేరకు కంచరపాలెం ట్రాఫిక్ పోలిసులు తెలిపిన వివరాలు ప్రకారం..

తాటిచెట్లపాలెం జంక్షన్ వద్ద గురువారం అర్ధరాత్రి కంచరపాలెం ట్రాఫిక్ ఎస్ ఐ జి . నాగేశ్వరావు తన సహచర సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఆ సమయంలో ఓ యువకుడు స్కోడా కారులో (ఏ పి 31 ఏ వై 2799) అటుగా వచ్చాడు . బ్రీత్ ఎనలైజర్‌తో మద్యం సేవించాడో? లేదో? తనిఖీచేసే ప్రయత్నం చేయగా పక్కనే ఉన్న లారీని ఢీకొట్టి వేగంగా డ్రైవింగ్ చేస్తూ పరారయ్యేందుకు చూసాడు. ట్రాఫిక్ పోలీసులు అతన్ని ఆపే ప్రయత్నం చేశారు. అయితే రోడ్డుపై తీవ్ర ట్రాఫిక్ జామ్ అవటంతో సదరు యువకుడు పోలీసులకు దొరికిపోయాడు.

మద్యం సేవించాడేమో అని ఉద్దేశంతో మరోసారి తనిఖీ చేయగా ఆల్కాహాల్ శాతం 37 వచ్చింది. దీంతో యువకుని పైన రాష్ డ్రైవింగ్ కేసును మరియు మద్యం సేవించిన కేసు నమోదు చేసి కారును సీజ్ చేశారు. ఈ ఘటనలో ట్రాఫిక్ సిబ్బందికి, యువకుడికి మధ్య స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది కారు అద్దాలు పగలగొట్టి కారును సీజ్ చేశారు. ఈ ఘటనలో ఎస్సైకు మరియు ఆ యువకునికి స్వల్ప గాయాలయ్యాయి.

## కలాం సంస్కారం మేరుతుల్యం

### నిరాడంబరత అతని సగుణం .. విద్యార్థులు కలాంను స్ఫూర్తిగా తీసుకోవాలి

### ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి



కంచరపాలెంః మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం 3వ వర్ధంతిని శుక్రవారం ఎన్ఎస్‌టిఎల్ గేట్ ఎదురుగా హేమ పారడైస్ జంక్షన్ అబ్దుల్ కలాం చార్టిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు .ఈ మేరకు ట్రస్టు వ్యవస్థాపకుడు షేక్ ఖాసిం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లీడర్ పత్రిక ఎడిటర్ వివి రమణమూర్తి హాజరయ్యారు. ముందుగా అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ కుటుంబంలో అబ్దుల్ కలాం పుట్టి ఘనచరిత్ర కలిగిన గొప్ప దేశానికి ప్రథమ పౌరుడి స్థాయికి ఎదిగిన కలాం చరిత్ర కలిగిన గొప్ప దేశానికి ప్రథమ పౌరుడి స్థాయికి ఎదిగిన అందరికీ ఆయన స్ఫూర్తిదాయకమన్నారు .విద్యావేత్త శాస్త్రజ్ఞుడు, తాత్వికుడు ,మేధావి ,కళాకారుడు నిస్వార్థి ఇలా చెప్పుకుంటూపోతే లెక్కకు మించిన గుణాలు ఆయనలో ఉన్నాయని వాటిని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు .ఇస్లాం మతంలో పుట్టి హైందవ సంస్కృతి కళలు సంప్రదాయాలను గౌరవించడంతో పాటు ఆచరించిన ఆయన సంస్కారం మేరు తుల్యం. అన్నిటిని మించి ఆయన ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే ఆయన నిరాడంబర అనితర సాధ్యమన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం అబ్దుల్ కలాం జయంతి, వర్ధంతి వేడుకలు, మొదలైన కార్యక్రమాలు నిర్వహించడానికి వీలుగా కాసిం అబ్దుల్ కలాం చార్టిబుల్ ట్రస్టు పేరుతో ఒక ట్రస్టును రిజిస్టర్ చేసారు .తన సొంత ఖర్చు రూ 1.50 లక్షలు డిపాజిట్ చేసి దాని మీద వచ్చే వడ్డీతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందనీయం అన్నారు .ఒక సాధారణ వ్యక్తి ఇటువంటి కార్యక్రమాలను నిస్వార్థంగా నిర్మిస్తున్నారంటే అతని దేశభక్తి స్థాయి ఎటువంటిదో గమనించవచ్చు కాశీం వంటి భక్తులు నిజంగా భరతమాత ముద్దుబిడ్డలు రేపటి పౌరులుగా స్ఫూర్తిదాతలుగా చెప్పవచ్చు అన్నారు . . ఈ సందర్భంగా వ్యవస్థాపకుణ్ణి రమణమూర్తి ప్రత్యేకంగా కొనియడారు .తదనంతరం బాలబాలికలకు, వచ్చిన వారికి మిఠాయిలు పంచిపెట్టారు .ఈ కార్యక్రమంలో స్థానికులు, మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .



*గురుపౌర్ణమి సందర్భంగా శ్రీకృష్ణ సేవా సంఘం శివాజీపాలెం ఆధ్వర్యంలో అన్నదాన సమారాధన. ముఖ్య అతిథి వైఎస్ఆర్ సిపి తూర్పు నియోజకవర్గం శ్రీనివాస్ వంశీకృష్ణ మరియు 16వ వార్డు అధ్యక్షులు పీతల గోవిందు. కమిటీ సభ్యులు వెంకట రమణ పోలారావు, శ్రీనివాస్ చిన్న సుధా, రాంబాబు గోవిందు, నంద రమేష్ తదితరులు పాల్గొన్నారు.*

## రోడ్లు శుభ్రపరచిన ఎస్డీఐ విద్యార్థులు

ఆరిలోవ : గిరి ప్రదక్షిణ తర్వాత బీఆర్టీఎస్ రోడ్లపై పేరుకున్న చెత్తను మునిసిపల్ కార్మికులకు తోడుగా ఆరిలోవలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు శుక్రవారం నాడు శుభ్రపరిచారు. ముడసర్లోవ ఉద్యానవనం నుండి పినకిల్ హాస్పిటల్ వరకు రోడ్లను తుడిచి, చ్కవర్లలో నింపి చెత్తను మునిసిపల్ వాహనంలో వేశారు.

అధ్యాపకు రాలు నయన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని నిజమైన స్వచ్ఛతా ఉత్సవం గా శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు కొనియాడారు.

50 మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలభాను విద్యాలయంలో ఘనంగా గురుపూజోత్సవం



మురళీనగర్ : గురువు కరుణా కటాక్షాలుంటే దేవుడి దయ కన్నా గొప్పవరం అని పాఠశాల ప్రిన్సిపాల్ శుభశ్రీ అన్నారు. స్థానిక బాలభాను విద్యాలయంలో విద్యార్థులందరిచేత శనివారం గురుపూజా మహోత్సవాన్ని నిర్వహింప జేశారు గురువుల చిత్రపటాలైన మాస్టర్ సివివి, మాస్టర్ ఎం.ఎన్., మాస్టర్ ఇ.కె., మాస్టర్ కెపికె చిత్రాలను పెట్టి వాటికి పూల మాలలు అలంక రించి గురు పూర్ణిమ రోజున విద్యార్థులందరిచే పుష్పాలు సమర్పింప జేసి గురు పాదుకాష్టకం చదివించారు.

ఈ పూజా కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఇతర ఉపాధ్యా యులైన ఎం. లక్ష్మి, భామిని, ప్రవీన, పి.ఇ.టి. రామారావు తదితరులు పాల్గొన్నారు.



## ఐటి పరిజ్ఞానంతో రాష్ట్రంలో చిన్నతరహా పారిశ్రామిక వేత్తలు

### గీతం సదస్సులో ప్రభుత్వ ఐటి సలహదారు జె.ఎ.చౌదరి



సాగర్‌నగర్ : సరిఅయిన నైపుణ్య శిక్షణ అందకపోతే రానున్న సంవత్సరాలలో దేశంలో 13 మిలియన్ల మంది నిరుద్యోగ యువత తయారవుతారని అయితే సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని సరిఆయిన విధంగా ఉపయోగించుకోగలిగితే పట్టణాలతో పాటు గ్రామిణ ప్రాంతాలలోను చిన్న, మద్యతరహ, సూక్ష్మ పారిశ్రామిక వేత్తలను రాష్ట్రంలో తయారు చేయవచ్చునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐటి సలహదారు, ప్రత్యేక కార్యదర్శి జె.ఎ.చౌదరి అభిప్రాయపడ్డారు.గీతం డీమ్డ్ విశ్వవిదాయలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆద్వర్యంలో శుక్రవారం తేది: ప్రారంభం ఆయన 'మేనేజ్‌మెంట్ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం ' అంతర్జాతీయ సదస్సును ఆయన ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు.బంగ్లాదేశ్ తరహలో దేశంలోని గ్రామిణ యువతకు నైపుణ్య శిక్షణ అవసరమన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయం, శాంతిభద్రతలు, గ్రామిణాభివృద్ధి, పరిపాలనలలో ఉపయోగించుకోవడంలో ముందుంటారని తెలిపారు.రాజకీయ రంగంలోని ఉన్నవారే అంతగా ఆలోచించగలిగినప్పుడు సాంకేతిక విద్యను అబ్యసించే యువతరం ఎంత లోతుగా ఆలోచించాలో తెలుసుకోవాలని సూచించారు.గ్రామిణ యువత ఉపాధి అవకాశాల పెంపుదలపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ భారతీయ తాత్విక చింతన,విలువలు, పాశ్చాత్య సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు వెళ్ళాలన్నారు. నెబ్రాస్కా విశ్వవిద్యాలయం అంతర్జాతీయ అద్యయన విభాగం డైరక్టర్ డాక్టర్ పాట్రిక్ మెక్ నమారా మాట్లాడుతూ ప్రపంచం అంతా భారతీయ తాత్విక చింతన వైపు మళ్ళుతుండగా భారతదేశ ప్రజలలో క్రమేపీ విలువలు కనుమరుగవడం, వస్తు ప్రపంచానికి బానిస కావడం ఆందోళన కలిగిస్తోందన్నారు.

స్టీవ్ జాబ్స్ వంటి వారికి భారతదేశం స్ఫూర్తిని అందించిందన్నారు. భాదతదేశ గంగా నదికి మేధస్సును ప్రకాశింప చేసే గుణం ఉన్నదన్నారు.నిప్సింగ్ విశ్వవిద్యాలయం (కెనడా) స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరక్టర్ డాక్టర్ శివ ప్రసాద్ రవి మాట్లాడుతూ నూతన సాంకేతిక ఆవిష్కరణలు ప్రజల జీవితాలలో మార్పు తెచ్చినప్పుడే వాటికి విలువ ఉంటుందన్నారు.టెక్నాలజీ ఆవిష్కరణలలో ఇజ్రాయేల్ ఆదర్శమని భారతీయ యువత మేధో పరంగా ప్రపంచంలో ఎవరికీ తీసుపోరని వారిని సరిఅయిన దిశగా నడపాల్సి ఉందన్నారు.

ప్రధాన వక్తగా హజరైన ఇంటిగ్రేటిడ్ వర్క్‌ఫోర్స్ మేనేజ్‌మెంట్ సంస్థ సీనియర్ ఉపాద్యక్షుడు ఎ.శ్రీకాంత్ మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానం కారణంగా 'భాగస్వామ్య ఆర్థిక వ్యవస్థ' రూపొందుతోందని దీనిద్వారా ఆన్‌లైన్ ఉద్యోగాల సంఖ్య భవిష్యత్తులో పెరుగనున్నదని తెలిపారు. ఆన్‌లైన్ వాణిజ్యం ద్వారా దేశాల తలసరి ఆదాయాలు సహితం వృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు.కంపెనీలకు వెళ్ళి పనిచేసే రోజులు పోయి యువత ఆన్‌లైన్ కార్మికులుగా మారి స్వేచ్ఛగా ఉద్యోగం చేస్తూ ఇంటివద్దే ఉండి ఆర్జించే రోజు సమీపంలో ఉందన్నారు.దీనిపై ఇప్పటికే తమ సంస్థ ద్వారా దేశంలోని పలుప్రాంతాలలో గ్రామీణ యువతకు శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు.

కార్యక్రమానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా అద్యక్షత వహించగా, ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, సదస్సు కన్వీనర్‌లు డాక్టర్ ఎస్.అంజనాదేవి,డాక్టర్ సురేష్ శిరిశెట్టి తదితరులు హజరయ్యారు.

# విజయభాను

## సంపాదకీయం

### తస్మాత్ జాగ్రత్త..

పాకిస్థాన్ సైన్యం కొంతకాలంగా తెరవెనుక ఉండి సాగిస్తున్న ప్రజాస్వామ్య నాటకం బుధవారం నాటి ఎన్నికల నిర్వహణతో పరాకాష్టకు చేరుకున్నది. పాకిస్థాన్ ముస్లిం లీగ్ నాయకుడైన నవాజ్ షరీఫ్‌ను, జనాకర్షణ గల నాయకురాలైన ఆయన కుమార్తె మరియంను రాజకీయాలలో అనర్హులుగా ప్రకటించడమే కాకుండా ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా న్యాయస్థానం ద్వారా అవరోధం కలిగించింది. పోలింగ్ తేదీకి ముందే వారిని జైలుపాలు చేసింది. ప్రజాస్వామ్యానికి బద్ధులై ఉన్న పాత్రికేయులను వెంటాడి వేధించింది. మీడియా తనకు వంతపాడేలా చేసుకున్నది. దేశవ్యాప్తంగా నవాజ్ షరీఫ్ పార్టీలోని నాయకులను పెద్ద ఎత్తున ఇమ్రాన్‌ఖాన్ నేతృత్వంలోని పీటీఐలో చేర్పించింది. పోలింగ్ రోజు భారీ ఎత్తున సైన్యాన్ని బూత్‌లలో మోహరించింది. అయినా జనం అనూహ్యమైన రీతిలో ఓటేయడానికి వచ్చారు. దీంతో ఓట్ల లెక్కింపును కూడా ఏకపక్షంగా సాగించింది. బలమైన నాయకుడైన షరీఫ్‌ను బలహీనపరిచి, రాజకీయాల్లో ఎదగలేకపోతున్న ఇమ్రాన్‌ను గద్దె ఎక్కించడానికి సైన్యం నాలుగేండ్లుగా అనేక అక్రమాలకు పాల్పడ్డది. 2014లో ఇమ్రాన్‌ఖాన్ ఇస్లామాబాద్‌లో ధర్నా చేసి, నగరాన్ని స్తంభింపజేస్తే, సైన్యం పూర్తిమద్దతు ఇచ్చింది. దీంతో నాటి ప్రధాని నవాజ్‌షరీఫ్ నిస్సహాయంగా ఉండి పోవలసి వచ్చింది. ఇక ఆనాటి నుంచి నాలుగేండ్ల ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తూ, అన్ని రంగాలను శాసించడం మొదలుపెట్టింది. సాధారణ పరిస్థితుల్లోనైతే పాకిస్థాన్ సైన్యం తిరుగుబాటుచేసి అధికారాన్ని చేజిక్కించుకునేదే. పాకిస్థాన్ చరిత్ర పొడుగునా సైనిక పాలనే ఎక్కువగా సాగింది. కానీ ఇటీవలికాలంలో సైన్యం బహిరంగంగా ముందుకు రాలేకపోతున్నది. అంతకంతకూ ప్రజలలో పెరుగుతున్న ప్రజాస్వామిక స్పృహ ఇందుకు కారణం. పొరుగునే ఉన్న భారత్ ప్రజాస్వామ్య పరిమళాలను ఆస్వాదిస్తూ, అన్నిరంగాల్లో అభివృద్ధి చెందడం పాకిస్థానీయులకు కండ్లముందే కనిపిస్తున్నది. తాము గెలిస్తే భారత్‌ను మించి పాకిస్థాన్‌ను అభివృద్ధి చేస్తామని ఇటీవల పాకిస్థాన్ ముస్లిం లీగ్ నేత ఒకరు ప్రకటించారంటే ప్రజాభిప్రాయం ఎట్లా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. 1980 దశకం తర్వాత మధ్యతరగతి ప్రభావవంతంగా మారింది. దాదాపు ఎనిమిదిన్నర కోట్ల మంది మధ్య తరగతి జనం జర్మనీ జనాభాను మించి ఉన్నది. ఆర్థిక కోణంలో వినియోగదారులుగా చూస్తున్నారు తప్ప, సాంస్కృతిక, రాజకీయ కోణాలను విస్మరిస్తున్నారు. వీరు వస్త్రధారణలో పాశ్చాత్య దేశాల్లో ఉన్న పాకిస్థానీయులను అనుకరిస్తున్నారు. ప్రజాస్వామిక భావజాలాన్ని ఇష్టపడుతున్నారు. సైన్యంలో పంజాబీ అధికారుల పట్టు ఉండటం వల్ల పంజాబీ సమాజంతో వారికి భావసారూప్యం ఉండేది. సైన్యం బలంగా ఉంటేనే భారత్‌ను తట్టుకోగలమనే అభిప్రాయం ఉండేది. కానీ నవాజ్ షరీఫ్ కుటుంబం రాజకీయాల్లో బలపడిన తర్వాత పంజాబీలకు ప్రజాస్వామిక రాజకీయాల్లో తోవ దొరికినట్టయింది. ప్రజాస్వామ్య రాజకీయాల కు నవాజ్ షరీఫ్ కేంద్రబిందువుగా మారారు. దీంతో షరీఫ్ కుటుంబాన్ని రాజకీయాల నుంచి, దేశం నుంచి తప్పించడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. కానీ ప్రజాభిప్రాయం బలంగా ఉం డటం వల్ల సైన్యం షరీఫ్‌ను బహిరంగంగా ఎదుర్కోలేకపోయింది. అందువల్లనే ఇమ్రాన్‌ను ముందు పెట్టుకొని తెరవెనుక నాటకాలు మొదలుపెట్టింది. ప్రజలు సైనిక పాలనకు వ్యతిరేకంగా ఉన్నారని తెలువడంతో గత రెండు దశాబ్దాల్లో రెండు ప్రధాన రాజకీయ పార్టీలకు ధైర్యం వచ్చింది. ముషారఫ్ నేతృత్వంలోని సైనిక పాలనను అంతమొందించి, ప్రజాస్వామ్య పాలనకు బాట వేయడానికి 2006 మే 14వ తేదీన పాకిస్థాన్ ముస్లిం లీగ్ నేత నవాజ్ షరీఫ్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ నాయకురాలు బేనజీర్ భుట్టో లండన్‌లో ప్రజాస్వామిక పత్రం సంతకాలు చేశారు. న్యాయవ్యవస్థ సైన్యానికి భయపడకుండా నిలబడినందుకు విద్యావంతుల నుంచి పూర్తి మద్దతు లభించింది. 2008లో న్యాయవాదులు, ఇతర రంగాల్లోని విద్యావంతులు పెద్ద ఎత్తున ప్రజాస్వామ్య ఉద్యమం నడిపారు. ఈ ప్రజలు సైనిక పాలనకు వ్యతిరేకంగా ఉన్నారనేది ఇప్పటికే ధ్రువపడ్డది. అందువల్లనే సైన్యం తెరవెనుక ఉండి రాజకీయ వ్యవస్థను బలహీనపరుస్తూ, తమ కీలుబొమ్మ ద్వారా పాలించాలని భావిస్తున్నది. ఇందుకోసం న్యాయస్థానాన్ని కూడా ఉపయోగించుకుంటున్నది. ఇమ్రాన్‌ఖాన్ ఎన్నికల ప్రచారంలో భారత్‌పై అనేక సార్లు విషం కక్కారు. ఉగ్రవాద సంస్థలు, సైన్యం, ఇమ్రాన్ పార్టీ కలిసికట్టుగా వ్యవహరిస్తున్నాయి. ఇమ్రాన్‌ఖాన్ కనుక అధికారంలోకి వస్తే భారత్ అప్రమత్తం కావాలె. పొరుగు దేశాల్లో ప్రజాస్వామిక వ్యవస్థలను ఉండాలని భారత్ కోరుకోవడంలో తప్పులేదు.

## షిర్డీసాయిబాబాను దర్శించుకున్న కన్నబాబు



అచ్యుతాపురం: మండలంలోని వెదురువాడ గ్రామంలో ఉన్న గురుపౌర్ణమి సందర్భంగా శుక్రవారం షిర్డీ సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా యలమంచిలి నియోజకవర్గ వైయస్ ఆర్‌సీపీ సమన్వయకర్త యు.వి.రమణ మూర్తి (కన్న బాబు) సాయిబాబాను దర్శించు కుని పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆయన చేతుల మీదుగా అన్న సమా రాధన ప్రారం భించారు.

భారీగా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ, వైయస్ ఆర్‌సీపీ నాయకులు చేకూరి శ్రీనువాసరాజు, సర్పంచ్ ద్వారపురెడ్డి వెంకట లక్ష్మిబాబ్జి, దేశంశెట్టి శంకరరావు, బుజ్జి, ఆలయ కమిటీ సభ్యులు నల్లపురాజు అచ్యుత రామరాజు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ షిర్డీ సాయిబాబా సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

శ్రీ షిర్డీ సాయిబాబా సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం 'పాలబూత్ జంక్షన్' దగ్గర శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. దేవాలయం ప్రధాన అర్చకులు హరగోపాల్‌శర్మ పర్యవేక్షణలో గురువారం సాయంత్రం 6.30 గంటల నుండి శ్రీ సాయినాధుని పల్లకి ఉత్సవం అంగరంగ వైభవంగా అక్కయ్యపాలెం పురవీధులలో, భక్తుల మేళతాళాలతో కనులపండువగా సాగింది. శుక్రవారం గురుపౌర్ణమి సందర్భంగా ఉ.5.15ని॥ కాకడి హారతి, తదనాంతరం భక్తుల స్వహస్తాలతో సాయినాధునికి పంచామృతాభిషేకం, 8.30ని॥ నుండి 15కేజీల అన్నంతో సాయినాధునికి అఖండ అన్నాభిషేకం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 29వతేదీన మ॥ 12 గంటల నుండి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం జరుప నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య దర్శి రేవతిరావు, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## భీమిలి నియోజకవర్గంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి



భీమునిపట్నం : భీమిలి నియోజక వర్గంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఆలీవర్ రాయ్ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. శుక్రవారం చిట్టివలస జ్యూట్ కళ్యాణ మండ పంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి నియోజక వర్గంలో ఇటీవల డెంగ్యూ, మలేరియా ,విషజ్వరాలు ప్రభలు తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయిన లేదని అన్నారు. నియోజకవర్గంలో ప్రాంతాల వారిగా ప్రభుత్వ ఆసుపత్రిలు పరిశీలించిన పిమ్మట భీమిలి లో 16,తాళ్ళవలస లో 33,ఆనందపురం లో 40,పద్మనాభం లో 32,తగరపువలస ఎన్.ఆర్.ఐ లో 40 డెంగ్యూ కేసులు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వసతులు లేక,సిబ్బంది కొరత వలన రోగులను విశాఖపట్నం కెజిహెచ్ కు తరలిస్తున్నారని ఆయన తెలిపారు. భీమిలి లో 30పడకల ఆసుపత్రిలో కేవలం ఒక జనరల్, గైనకావజిస్ట్ తో నెట్టుకురావడం చాలా బాధాకరమని అన్నారు. అంతే కాకుండా పిల్లల డాక్టర్ కూడా లేరని ఆవేదన వ్యక్తంచేశారు. అంతేకాదు ఆనందపురం, పద్మనాభం లో కూడా ఇదే దుస్థితి కనబడుతోందని అన్నారు. ఇదే భీమిలి నియోజకవర్గ పరిస్థితి, ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జనసేన పార్టీ తరపున పెద్ద ఎత్తున ప్రజాఉద్యమం చేయనున్నట్లు ఆలీవర్ రాయ్ తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో జనసేన సేవాదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపాటి జాగ్రత్తలతో ఆరోగ్యం

కంచరపాలెం : సెయింట్ ఆంథోని పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ముఖ్యమంత్రి బాల సురక్ష ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు..

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. ప్రకాష్ మాట్లాడుతూ చిన్న పాటి జాగ్రత్తలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని అన్నారు.. విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. వైద్యులు కమల, పి. చైతన్య లత విద్యార్థులకు కంటి, చెవి, చర్మం, దంతాలను పరీక్షించారు. విద్యార్థులు ఎత్తుకు తగి నంత బరువు ఉన్నదీ లేనిదీ చూశారు.

కార్యక్రమంలో పాఠశాల సహాయ ప్రధానో పాధ్యాయులు జూలియన్, ఉపాధ్యాయులు సంజీవకుమార్, అంథోని పాల్, మధుబాబు, కిషోర్ కుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## 30న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటరీ తృతీయ వార్షికోత్సవం

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటరీ (వడ్రంగి సంఘం) పర్యవేక్షణ కమిటీ సభ్యుడు అలజంగి కృష్ణ



కంచరపాలెం : ఈ నెల 30 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటరీ( వడ్రంగి సంగం ) తృతీయ వార్షికోత్సవం నిర్వహించబడునని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటరీ (వడ్రంగి సంఘం) పర్యవేక్షణ కమిటీ సభ్యుడు అలజంగి కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు .ఆ రోజు ఎంవిపి కాలనీ దగ్గర వీర బ్రహ్మం గారి గుడి వేదికగా ఈ కార్యక్రమం నిర్వహించబడునని ఆయన పేర్కొన్నారు విశాఖపట్నం 13 జిల్లా ల నుండి నలుమూలల జిల్లాలో ఉన్న కార్పెంటర్ వడ్రంగి సంఘ కుటుంబ సభ్యులు వారివారి కుటుంబ సమేతంగా హాజరు కాగలరని ఆయన పేర్కొన్నారు. ఈ సంఘ వార్షికోత్సవంలో భాగంగా రానున్న రోజుల్లో సంఘ అభివృద్ధికి భవిష్యత్ ప్రణాళిక అని కార్యాచరణ చేపట్ట నున్నామని అని పేర్కొన్నారు. ఆ రోజు మధ్యాహ్నం నుండి వచ్చిన కార్పెంటరీ కుటుంబ సభ్యులకు భోజనము సాయంత్రం నుండి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ నున్నామని పేర్కొన్నారు.

కనుక ఈ కార్యక్రమానికి సంఘ సభ్యులు భారీ సంఖ్యలో హాజరు కాగలరని అయన తెలిపారు.

## బోటు మునక -- ఇద్దరికి గాయాలు

భీమునిపట్నం : భీమిలి జోన్ 21 వార్డ్ ఎగువపేట కు చెందిన గంటా సత్తయ్య ఫైబర్ బోటు అలల తాకిడికి తిరగబడిపోయి . సుమారు లక్షా ఇరవై వేలు రూపాయలు నష్టం వాటిల్లిందని వారిని ఆదుకోవాలని బాధితులు ను పరామర్శించడానికి వెళ్ళిన భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు కోరారు. శుక్రవారం ఉదయం 3గంటలకు సత్తయ్య తో పాటు గంటానూకరాజు, గంటా ఎల్లాజీ, వాసుపల్లి ఎల్లాజీ, వాసుపల్లి ధనరాజ్,కారి నూకరాజు తదితరులు సముద్రం లో వేట కు బోటు లో ప్రయాణిస్తున్న సమయంలో అలలు ఉధృతంగా రావడం తో బోటు తిరగబడింది. కాగా కారి ఎల్లాజీ,కారి నూకరాజు కు స్వల్పంగా గాయాలవడంతో స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వాళ్ళని ఆదుకోవాలని నూకరాజు కోరారు. ఈవిషయంపై మంత్రి గంటా శ్రీనివాసరావు కు, కలెక్టర్ ప్రవీణ్ కుమార్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యకారుల నాయుకులు కాసరపు నాగరాజు, వాసుపల్లి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి



భీమునిపట్నం : స్థానిక జూనియర్ కాలేజ్ లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా వై.యస్. ఆర్.సి. పి. విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు ఆయన విగ్రహానికి పూలమాలలు వెసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞాన వీధుల్లో విహరించి, లక్ష్యాలను స్వప్నించి సాధించాలని చెప్పిన కోట్లాదిమంది భారతీయుల స్ఫూర్తి ప్రధాత అబ్దుల్ కలాం అని అన్నారు. వై.యస్.ఆర్.సి.పి. విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు ఆయన విగ్రహనికి పూలమాలలు వెసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమం లో జూనియర్ కాలేజ్ ప్రిన్స్ పాల్ , అధ్యాపకులు మరియు వై.సి.పి స్టూడెంట్ యూనియన్ నాయ కులు కొయ్య.రామక్రిష్ణ,, మరియు సభ్యులు ఎం.. శంకర్, బి.ప్రభాకర్ ,ఎం.. గౌరీ శంకర్ ,కె. కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సమకవి సమయం

### 'అలలు - కలలు'

నీ తాళాం - నా తాళాం ఒక్కటే;
ఇరుకప్పలకు తాళాం ఒక్కటే;
ఇరువురి హృదయాలను బంధించే నాథుడు ఒక్కడే
కావాలి మనకి
అక్కా-చెల్లిలం ఏరల్లుం కావాలి మనం
జంట నగరాలకు ఏలేరాజు ఒక్కడే కావాలి మనకి
'అలలు- కలలై' ఎగసే; ఎగసే
ఒక్క సముద్రుడు హృదయంలో ఉండాలి మనం ...॥నీ తాళం॥
చిన్ననాటి జ్ఞాపకాలు జ్ఞప్తున్నాయి
ఆటలాడుకున్నాం మనం
కల్సి పాటలు పాడుకున్నాము మనం
ఏ ఒక్క దానికోసమైనా;
ఇరువురం మారాం చేసుకున్నాము మనం
ఈ ఒక్కదాని కోసం
ఎందుకు విడిపోవాలి మనం ...॥నీ తాళం॥
ఒకే ఇంటికి - ఒకే అల్లుడు కావాలి
మనకు - రావాలి మనకు
ఎక్కడలేదు ఈ చరిత్ర
మనతోనే మొదలవ్వలేదు ఈ బాగోతం
అక్క వెళ్ళి వస్తే చెల్లి
చెల్లి వెళ్ళి వస్తే అక్క
రాకపోకలు సాగిద్దాము
ఒకే తాళం ఇచ్చి పుచ్చుకొద్దాము మనం
ఇద్దరు పెళ్లాల మొగుడికి
ఏ ఆటంకం లేకుండా!
హాయ్-హాయ్-గొల్పుద్దామా మనం
ఆనందగుందామా మనం ...॥నీ తాళం॥

... కవితా రచన
యల్.సిద్ధు
సెల్ నెం: 6301658060

## పంచాంగం

మాసం : నిజ జ్యేష్ఠ ; తిథి : బహుళ పాడ్యమి రా.2.2.6; శ్రవణం రా.2.55; ఉ.శే.వ.6.31వ | శనివారం 28-07-2018

**మేషం** : రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. కోపతాపాలు అధికంగా వుంటాయి. స్త్రీలు తొందరపాటుతనం వల్ల ప్రియ తములను దూరం చేసు కుంటారు. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. **వృషభం** : వృత్తి వ్యాపారాల యందు మంచి ధనలాభం, నూతన వ్యక్తులతో పరిచయాలు, దూర ప్రాంతాల నుంచి మంచి వార్తలు వింటారు. మీ ఉత్సాహాన్ని అదుపులో ఉంచుకోవటం శ్రేయస్కరం. వృత్తిపరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. దంపతుల మధ్య సఖ్యతాలోపం, కలహాలు చోటు చేసుకుంటాయి.

**మిధునం** : శారీరక అలసట, అనవసరపు ప్రయాణాలు, ప్రయాణాల వలన అలసట, చిరాకు కలుగును. మిత్రులతో ఇష్టాగోష్టి చేస్తారు. తలపెట్టిన పనులు వేగవంత మవుతాయి. ప్రైవేటు, పత్రికా సంస్థల్లో వారికి మార్పులు వాయిదాపడతాయి. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. భాగస్వామికుల మాటతీరు, కదలికలను ఎంతైనా మంచిది. బ్యాంక్ వ్యవహారాలలో మెళకవ వహించండి.

**కర్కాటకం** : ఆరోగ్య విషయమై తగు జాగ్రత్త అవసరం. నరముల బలహీనత, మనోధైర్యం వలన అనుకున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి.

**సింహం** : ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శుభకార్యాలపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు. పెండింగ్ వ్యవహారాలు పూర్తి చేస్తారు.

**కన్య** : కార్యలాభం, గృహ లాభం, శుభకార్యలాభం, మిత్రుల సహాయ సహకారాలు లభించును. విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది.

**తుల** : చక్కని వ్యాపారాలు జరుగును. నూతన వస్తు, వస్త్ర లాభం, వాహన సౌఖ్యం కలుగును. చేయు వృత్తి వ్యాపారాలయందు అనుకూలత, దైవదర్శనం కలుగును. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం.

**వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు సంతృప్తిగా ఉండును. పాత రుణాలు వసూలు, శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది.

**ధనుస్సు** : కొత్త వారితో పరిచయాలు పెరుగుతాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలం. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి.. ఆరోగ్యరీత్యా తగు జాగ్రత్తలు అవసరం. అనవర ప్రయాణాలు, ఖర్చులు అధికం.

## భీమిలి ఏ.పి.ఆర్.జే.సి.లో విద్యార్థినులకు అస్వస్థత



భీమునిపట్నం : స్థానిక ఆంధ్రప్రదేశ్ గురుకుల పాటశాల లో ఫుడ్ పోయిజన్ అయి పదమూడు మందికి అస్వస్థత గురయ్యారు ఈసందర్భంగా ప్రిన్సిపల్ రామరాజు వివరణ అడుగగా లక్ష్మివారం రాత్రి పిల్లలకు ఆహరం తిన్న వెంటనే ఫుడ్ పాయిజన్ అయి పదమూడు మంది అస్వస్థత గురయ్యె వాంతులు చేసుకున్నారని వెంటనే ఏ ఎన్.ఎం తులసి పిల్లలకి టాబ్లెట్లు వేసారని వాంతులు తగ్గాయని వారికి పడుకోనేముందు వారికి గ్లూకోజ్ తాగి పడుకున్నారని తెలిపారు. ప్రస్తుతం అందరి పరిస్థితి బాగుందని ఆయన తెలిపారు.

మధ్యాహ్నం డిప్యూటీ తహసిల్దారు త్రినాద్, సి.ఐ.బాల సూర్య రావు, ఏ.పి.ఆర్. జే.సి.స్కూల్ కి వచ్చి సందర్శించి పిల్లల్ని వివరణ అడిగి తెలుసుకున్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# సిహెచ్ నాగాపురాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

## రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు



గొలుగొండ : వివిధ అభివృద్ధి పథకాలకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. శుక్రవారం గొలుగొండ మండలం సిహెచ్.నాగాపురం, కొంగసింగి గ్రామాల్లో 'గ్రామదర్శిని గ్రామ వికాసం' కార్యక్రమంలో ఆయన పాల్గన్నారు. నాగాపురంలో తారురోడ్డు, కొంగసింగి గ్రామంలో అంగన్వాడీ భవనంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలలో నాగాపురం గ్రామానికి మంజూరు చేసిన రూ. 6 కోట్ల 25 లక్షల 16 వేల రూపాయల నిధులను గ్రామంలో సద్వినియోగం చేసుకున్నందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అంతర్గత రోడ్లు, శివారు రోడ్లు చక్కగా నిర్మించుకున్నారని, తాగునీటి పథకాలు, చెరువులలో పూడిక తీత, పింఛన్లు రైతు డ్వాక్రా రుణమాఫీలు, గృహ నిర్మాణాలు, ఇంకుడు గుంతలు మొదలైనవన్నీ పకడ్బందీగా పూర్తి చేసుకున్నారన్నారు. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి గ్రామంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిజమైన నాయకుడు ఓట్ల గూర్చి గాక ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకు పాటుపడతారని చెప్పారు. గ్రామస్తులు కోరిన సిసి రోడ్లకు రూ.24 లక్షలు, మూడవ తాగునీటి పథకానికి రూ.40 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా స్మశ్మానం అభివృద్ధికి రూ.10లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. పాఠశాల భవనాల మరమ్మత్తులు, మరుగుదొడ్ల నిర్మాణం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియ విడతల వారీగా నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. రూ. 16 వేల కోట్ల లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేసామని, రాష్ట్రంలో 55 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలలో ఉన్నవారికి ఇప్పటివరకు రూ.8 వేలు చొప్పున ఇచ్చామని, వచ్చే నెలలో మిగిలిన రెండు వేలు అందజేయనున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా చంద్రన్న భీమా, చంద్రన్న పెళ్లి కానుక, నీరు చెట్టు మొదలైన పథకాలను అమలు చేస్తున్నట్లు, ఒంటరి మహిళలకు కూడా పింఛన్లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జీతాలు పెంపుదలకు కారణమైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పటానికి మంత్రి అయ్యన్నతో కలసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సిహెచ్. తారక వేణుగోపాల్, ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ చెల్లూరి సత్యనారాయణ, పంచాయతీరాజ్ ప్రాజెక్ట్స్ ఈఈ గోపినాథ్, పిఆర్‌డిఈ సత్యంనాయుడు, తహశీల్దార్ అంబేద్కర్, ఐసిడిఎస్ పిఒ ఎం. శ్రీకళ ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు

కొయ్యూరు : నేటి నుంచి ఆగస్టు 3వరకు మావోయిస్టుల వారోత్సవాలు జరగనున్న నేపథ్యంలో మండలంలో కొయ్యూరు, మంప పోలీసులు గట్టి బందోబస్తు, నిఘా ఏర్పాటు చేశారు. గురువారం గుడ్లపల్లి కూడలి వద్ద, శుక్రవారం కాకరపాడు కూడలి వద్ద, ఇతర కూడలిలలో ముమ్మర పోలీసు తనిఖీలు చేపట్టారు. వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎస్సై రుక్మంగధరరావు, మంప ఎస్సై శ్రీనివాసరావు, స్పెషల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శింగవరంలో గురుపౌర్ణమి వేడుకలు



కొయ్యూరు : మండల కేంద్రంలోని శింగవరం శ్రీషిర్డిసాయి బాబా ఆలయంలో శుక్రవారం గురుపౌర్ణమిని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ప్రభాతసేవ, పంచామృత అభిషేకాలతో మొదవలైన పూజలు, అష్టోత్తర పూజా కార్యక్రమాలు, మధ్యాహ్నం కాకడహారతి విశేషంగా నిర్వహించారు. మధ్యాహ్నం టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎంవివి.ప్రసాద్, సీత దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా సుమారు 1500 మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గాడి శ్రీరామ్మూర్తి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, వైసిపి నేత వారా నూకరాజు, తెలుగు యువత అధ్యక్షులు అనిశెట్టి చిరంజీవి, టిడిపి నేతలు రాజశేఖర్, తోటదొరబాబుతో పాటు మొట్టడం అశోక్ పాల్గొన్నారు.

## పంపిణీకి యూనిఫారాలు సిద్ధం

రోలుగుంట : విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన యూనిఫాం దుస్తులు 5,904 జతలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల విద్యాశాఖాధికారి కిరణ్మయి తెలిపారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఎంపిపి, ఎంపియూపి, జెడ్పీ ఉన్నత పాఠశాలలు 54 ఉండగా, ఒకటి నుంచి 8వ తరగతి వరకూ బాలురు 1492 మంది, బాలికలు 1460 మంది విద్యాభ్యాసం చేస్తున్నారని, వీరికి రెండేసి జతల చొప్పున పంపించారని తెలిపారు. వాటిని వెంటనే తీసుకువెళ్లాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమాచారంఅందించామన్నారు.

## విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

యలమంచిలి రూరల్ : విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు తగు శ్రద్ధచూపాలని కొత్తపేటలోని జిల్లా పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాల హెచ్ఎం అప్పారావు అన్నారు. పట్టణంలోని కొత్తకోట జిల్లా పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వసతులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల క్రమశిక్షణ, పాఠ్యాంశాల ఇతర విషయాలపై చర్చించారు.

## విద్యార్థులకు చేయూత అభినందనీయం

నాతవరం : తండ్రి జ్ఞాపకార్ధంగా పేద విద్యార్థులకు చేయూత ఇవ్వడం అభినందనీయమని గునుపూడి పాఠశాల హెచ్ఎం, ఏపిటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు కూండ్రపు సత్యనారాయణ అన్నారు. ఇదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసిన సుర్ల రామ్మూర్తినాయుడు ప్రధమ వర్ధంతి సందర్భంగా భార్య సత్యవతి, కుమారుడు శ్రీనివాస్, కోడలు రామనాగసత్యవతి విద్యార్థులకు కంచాలు, ఇతర సామగ్రి పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటా ఈ ప్రక్రియ కొనసాగిస్తామని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## నవోదయకు పూజిత ఎంపిక

రావికమతం : కొత్తకోట సెయింట్ మేరీస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థిని బత్స పూజిత నవోదయకు ఎంపికైంది. మార్చి నెలలో ఆ పాఠశాల అర్హిక పరీక్ష జరిగింది. పూజిత అర్హత సాధించడంతో ఆ స్కూల్ కరస్పాండెంట్ శంకర్, హెచ్ఎం అఫీజ్, ఉపాధ్యాయులు పూజితను అభినందించారు.

## ఘనంగా గురుపూర్ణమి

నాతవరం : శుక్రవారం గురుపౌర్ణమి సందర్భంగా నాతవరం శ్రీ షిర్డిసాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు ఈ సంవత్సరం అధికంగా హాజరై ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. గురుపౌర్ణమి సందర్భంగా 108 కలశాలతో జరిగే పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సుమారు 4వేల మంది భక్తులు అన్నసమారాధాన కార్యక్రమం చేపట్టారు.

### భీమిలిలో సౌమ్య గిరి ప్రదక్షిణ

భీమునిపట్నం: భీమిలిలో శుక్రవారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు రొంపిచర్ల సింగరాచార్యులు, ఆద్వర్యంలో గిరిప్రదక్షణ కార్యక్రమం జరిగింది. భక్తులు ఉదయం నర్సింహస్వామి ఆలయానికి చేరుకొని ఆలయం కొండ మొదలు కొని నుంచి పాలిటెక్నిక్ కాలేజ్ మీదుగా బయలుదేరి కొండ చివరన ఉన్న ఉగ్రనర్సింహస్వామి ని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు తీసుకొని అక్కడ నుంచి కృష్ణాకాలని ,చిన్న బజార్,మెయిన్ రోడ్ మీదుగా తిరిగి నర్సింహస్వామి దర్శించుకున్నారు.

## ఆశ్రమ పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్లు

### ఆకుకూరలను పండించేందుకు సిద్ధం చేస్తున్న వార్డెన్లు

కొయ్యూరు : ఏజెన్సీ అశ్రమ పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. చాలా ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీ స్థలాలున్నాయి. కొన్ని పాఠశాలల్లో నాలుగైదు ఎకరాలుంటే మరి కొన్ని చోట్ల ఎకరానికి తక్కువగా ఖాళీ స్థలం ఉంది. ఉన్న స్థలంలో న్యూట్రీగార్డెన్లను ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమశాఖ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో అన్ని పాఠశాలల్లో వాటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభించారు. ఏజెన్సీలో 122 ఆశ్రమ పాఠశాలలున్నాయి. వీటిలో 34 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి రోజా మెనూలో ఆకుకూరలను పెడుతున్నారు. వాటిని బయట నుంచి కొనుగోలు చేస్తున్నారు. అలా కాకుండా పాఠశాలల్లోనే న్యూట్రీ గార్డెన్లను ఏర్పాటు చేస్తే తాజా ఆకుకూరలను విద్యార్థులకు అందించే వీలుంటుంది. రక్తహీనతను నివారించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

అందుకు అనుగుణంగా ఆకుకూరల పండించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని చోట్ల ఇప్పటికే స్థలాలు సిద్ధం చేసి, విత్తనాలు జల్లారు. మరికొన్ని పాఠశాలల ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించి, దున్నిస్తున్నారు. విత్తనాలు వేసిన తర్వాత నెల లోపు మంచి ఆకుకూరలు లభిస్తాయి.

## షిర్డిసాయిబాబాను దర్శించుకున్న మంత్రి సతీమణి



నర్సీపట్నం : గురుపౌర్ణమిని పురస్కరించుకొని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి మండలంలోని దుగ్గాడ గ్రామంలో షిర్డిసాయిబాబా గుడికి విచ్చేసి బాబాను సందర్శించుకున్నారు.

ఈ కార్యక్రమం లో ఎంపిపి సుకల రమణమ్మ కూడా ఉన్నారు.

## రుణాల మంజూరుకై బ్యాంకు అధికారులు సహకరించాలి

### ఎస్సీ కార్పొరేషన్ అధికారులు బ్యాంకుల చుట్టు ప్రదక్షణ



బ్యాంకు అధికారులతో మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది

నర్సీపట్నం : ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు రుణాలు మంజూరుకి బ్యాంకు అధికారులు సహకరించాలని ఎస్సీ కార్పొరేషన్ ఏఇఒ మిస్కిన్ కోరారు. గత మూడు రోజులుగా నియోజక వర్గంలోని పలు బ్యాంకుల అధికారులను కలిసి విషయాన్ని తెలుసుకున్నారు. రుణాలకై ఇంటర్వ్యూలు నిర్వహించి నెల రోజులవుతున్నా నేటికి లబ్ధిదారులకు రుణాలు ఇస్తారో, ఇవ్వరో తెలియజేయకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఒక్కో బ్యాంక్‌కి మండల పరిషత్ కార్యాలయం, మున్సిపాలిటీ నుండి జాబితాల వచ్చి నెల రోజులైందన్నారు. 2018-2019 సంవత్సరానికి సంబంధించి అర్హుల జాబితాను బ్యాంకు అంగీకరిస్తూ అప్రోవల్ చేయాల్సి ఉందన్నారు. కార్పోరేషన్ సిబ్బంది భాస్కర్, జిల్లా లీగ్ ఫెనిలిటేటర్ ఎం.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులంతా బ్యాంకు ఖాతాలు తెరవాలి

### ఎస్సీ కార్పొరేషన్ ఏఇఒ మిస్కిన్



నాతవరం : ఎస్సీ కార్పొరేషన్‌ను లబ్ధిదారులంతా బ్యాంకు ఖాతాలు తెరవాలని ఎస్సీ కార్పొరేషన్‌ను సుమారు కార్యనిర్వాహక సంచాలకులు షేక్ మిస్కిన్ సూచించారు. శుక్రవారం మండలంలోని వైడిపేట, నాతవరం ఏపిజివిబి, గునుపూడి ఏపిజివిబి బ్యాంకులు ఫీల్డ్ అధికారులతో సంప్రదించారు.

మండలానికి కేటాయించిన 100 ఎస్సీ యూనిట్లకి సంబంధించి లబ్ధిదారులు బ్యాంకు అధికారులకు డాక్యుమెంటేషన్‌కి అవసరమైన దృవపత్రాలు సమర్పించాలన్నారు. యూనిట్ గ్రాంట్ చేసే ముందు అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో దృవీకరించడం జరుగుతుందన్నారు. 2018-2019 సంవత్సరానికి సంబంధించి లక్ష్యాలను బ్యాంకు అధికారులు చేరుకోవాల్సి ఉందన్నారు. నెలాఖరులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది భాస్కర్, జిల్లా లీగ్ ఫెనిలటేటర్ ఎం.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత మాజీ రాష్ట్రపతి డా.అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి



అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న సనపల బంగారురాజు

మాధవధార : నేటి యువత మాజి రాష్ట్రపతి కిర్తిశేషులు డాక్టర్ అబ్దుల్ కలాంను అదర్శంగా తీసుకోవాలని మాధవధార జివిఎంసి పూర్వ విద్యార్దుల సంఘం ఛైర్మన్ సనపల బంగారు రాజు అన్నారు.

శుక్రవారం డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి పూర్వ విద్యార్దుల సంఘం కార్యా లయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి ఉత్తమ సేవాలను అందించారని అన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి దేశం గర్వించదగ్గ వ్యక్తిగా ఎదిగారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్దులు సనపల పాండురంగారావు, సనపల స్వామిబాబు, సనపల మురళీకృష్ణ, సనపల రవికుమార్‌స్వామి, మూల రాము, బత్తుల శ్రీనివాస్‌చక్రవర్తి, సనపల శ్రీకాంత్, సనపల అనీల్‌మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతి పాలిటెక్నిక్‌లో కాన్సర్‌పై అవగాహన సదస్సు




అచ్యుతాపురం: స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం కాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రముఖ రసాయనశాస్త్ర అధ్యాపకులు కె.రామ్మోహన్‌రావు పాల్గొని మాట్లాడారు. కాన్సర్ అనగానే ముందుగా గుర్తు వచ్చేవి సిగరెట్లు, మద్యపానం, మనం తినే తిండి, మన ఆహారపు అలవాట్లు వలన కూడా కాన్సర్ వస్తుందన్నారు. అంతే కాకుండా క్రిమి సంహారక మందులు, ఎరువులు, కాల్షియం కార్బైడ్, గాలిలో వుండే కెమికల్స్ వంటి వలన కాన్సర్ వస్తుందని, వాటి గురించి తెలియజేశారు. వీటిని నివారించడానికి ఏంటీ ఆక్సిడెంట్లు ఉపయోగించాలన్నారు. కల్తీలేని ఆహార పదార్థాలు, తాజా ఆహారాన్ని తీసుకోవాలన్నారు. కూరగాయలను, పండ్లను తినే ముందు ఉప్పు, తినేసోడా కలిపిన నీటితో కడగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్, ప్రిన్సిపల్ కె.శ్రీనువాసరావు, కళాశాల గౌరవ అధ్యక్షులు ధర్మిరెడ్డి అప్పల నాయుడు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిఎస్‌టి సమస్య తీర్చాలని విజ్ఞప్తి

యానాం: ప్రభుత్వ అభివృద్ధి పనులలో నిర్మాణపని అంచనాలలో పన్నును చేర్చకుండా కాంట్రాక్టర్లు 12 శాతం జిఎస్‌టి చెల్లించాలంటూ ప్రజాపనుల శాఖ చెప్పటంతో తగు న్యాయం చేయాలని యానాం కాంట్రాక్టర్లు, పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావుకు విజ్ఞప్తిచేశారు. నాలుగు రోజులు ఢిల్లీ పర్యట ముగించుకొని పుదుచ్చేరి చేరుకున్న మంత్రి మల్లాడిని ఆయన కార్యాలయంలో కాంట్రాక్టర్లు దవులూరి సత్తిబాబు, గందం శంకరరావు, మట్టపర్తి గణేష్, టి.ఎస్ రాజేశ్వరరావు, బృంద కలిసి పనిని దక్కించుకోవాలన్న పోటీలో అంచనా మొత్తం కన్నా 15 నుంచి 30 శాతం తక్కువకు టెండర్లు వేస్తున్న కాంట్రక్టుర్లకు లాభం రాని పరిస్థితులలో మరో 12 శాతం పన్నును ఎలా చెల్లించగలమని వారు మంత్రికి వివరించారు. ఈ సమస్యపై మంత్రి మల్లాడి పుదుచ్చేరి వాణిజ్యపన్నులశాఖ అధికారి శ్రీనివాసన్‌తో చర్చించారు. మొదటి జిఎస్‌టిని చెల్లిస్తే తరువాత తిరిగి పరిహారం ఇస్తామని అధికారి వివరించారని కాంట్రాక్టర్ దవులూరి సత్తిబాబు తెలిపారు. ఈ సమస్య గురించి కాంట్రాక్టర్ల బృందం పుదుచ్చేరి రాష్ట్ర కాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షుడు గుణశీలన్‌తో చర్చించారు. ప్రజాపనుల శాఖ చీప్ ఇంజనీరును వివిధ అంశాలగురించి చర్చించామన్నారు.

# ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ చైల్డ్‌లైన్ ఓపెన్ హౌస్ ప్రొగ్రాం



మెట్టకూరు: శుక్రవారం మెట్టకూరు, ఫిషర్‌మన్ పేట గ్రామమంనందు ఉమ ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ చైల్డ్‌లైన్ 1098 యానాం వారి ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ ప్రొగ్రాం నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిలుగా విద్యాశాఖ అధికారి కాలే సాయినాథ్, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ చింతా రామకృష్ణరాయ్, జెజెబి మెంబర్ నున్న రామకృష్ణరావు, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ శ్రీమతి లక్ష్మీబాయ్ పాల్గొన్నారు. చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ ఎన్. ప్రియాంక మాట్లాడుతూ చైల్డ్‌లైన్ అనేది జాతీయస్థాయిలో ఆపదలో ఉన్న బాల బాలికల కోసం 24 గంటలు పనిచేస్తుందన్నారు. ఎవరైనా తప్పిపోయి, పారిపోయిన అనాథ బాలలు, బాల కార్మికులు, బాల్య వివాహాలు, పిల్లలపై లైంగిక దాడులు, భిక్షాటన చేయు బాలలు కనిపిస్తే 1098కి ఫోన్ చేసి సమాచారం అందించాలని చెప్పారు. అనంతరం సాయినాద్ మాట్లాడుతూ పిల్లలు యొక్క విద్యకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరుగుతుంది. నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుంది కావున పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని చెప్పారు. అనంతరం నున్న రామకృష్ణరావు మాట్లాడారు.

# 'వీధి బాలలం' సినిమా విజయవంతం కావాలి పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి గంటా



విశాఖపట్నం : వీధిబాలల హక్కుల కోసం, వారి స్వతంత్రంకై నిర్మించిన వీధిబాలలం చిత్రం విజయవంతం కావాలని మంత్రి గంటా శ్రీనివాసురావు కోరారు. హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించిన 'వీధిబాలలం' సినిమా పోస్టర్‌ను శుక్రవారం వీజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి బాలల హక్కులను ప్రశ్నించే కాన్సెప్ట్‌తో రూపొందించిన ఈ సినిమా అందర్నీ ఆలోచింపచేస్తుందన్నారు. ఇలాంటి సినిమాలు సమాజానికి ఎంతో ఉపయోగమన్నారు. ఇలాంటి సందేశాత్మక చిత్రాలకు ప్రభుత్వ సహకారాలు ఉంటాయన్నారు. 13 జిల్లాలో డిఈఒలతో మాట్లాడి బాలలందరూ ఈ సినిమా తిలకించే విధంగా కృసిచేస్తానన్నారు. ఎన్నో ప్రయాసలకోర్చి ఈ సినిమాను నిర్మించిన నిర్మాత ఎ.వి.వర్మ రాజును ఆయన అభినందించారు. గౌరవ అతిథిగా హాజరైన వికేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ బాలలందరూ బడిబాట పట్టాలని వీధిబాలల భవిష్యత్తు మార్పురావాలని కోరారు. దర్శకులు తారక్ మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరిలో షూటింగ్ ప్రారంభించామని ఇప్పుడు పోస్ట్ ప్రొడక్షన్ వర్కు కూడా ప్రారంభమైందన్నారు. సెప్టెంబర్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ఎ.వి.వర్మరాజు, డిఎస్ఎస్‌వి. వర్మ కన్నబాబు, ఎఫ్.ఎం. బాబాయి తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం 23వేల గృహాలు

## యూజీడీ సమస్యలను పరిష్కరిస్తాం ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : పేదల కోసం 23 వేల గృహాలను సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. దక్షిణంలో పి1, పి2లో 23 వేల మంది ఉన్నారని వీరికి త్వరలోనే గృహాలు అందచేస్తామన్నారు. సింగిల్, డబుల్ బెడ్‌రూం లలో లబ్ధిదారులు ఏది అడిగితే అదే ఇవ్వడం జరుగుతుందన్నారు. 29వ వార్డులో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించి సమస్యలను అడిగితెలుసుకుని వెంటనే పరిష్కరిస్తామని బరోసా ఇచ్చారు. దక్షిణంలోని కొన్ని ప్రాంతాల నుంచి యూజీడీపై ఫిర్యాదులు వస్తున్నాయని త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దాసన సత్యనారాయణ, గనగళ్ల సత్యవతి పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి

యానాం: స్థానిక వాసవి ఆలయం వద్ద శ్రీ సిరిడీసాయికు వందలాదిమంది భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం గురుపౌర్ణిమిని పురస్కరించుకొని భక్తులు తెల్లవారుజామున గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి దేవాలయం వద్ద భక్తులు బారులతీరి వివిధ దేవాలయాలలో పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయాలవద్ద మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. రాత్రులు ఉపవాస పూజలకూడా నిర్వహించనున్నారు. దేవస్థాన కమిటీ అధ్యక్షులు కాపగంటి ఉమాశంకర్ కమిటీ సభ్యులు దేవాలయాలవద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసి పర్యవేక్షించారు. పోలీసులు భద్రతా ఏర్పాట్లును పర్యవేక్షించారు.

# శ్రద్ధగా చదివితే ఉన్నత శిఖరాలు

తాళ్లరేవు: ప్రతివిద్యార్థి గురువులు నేర్పిన విద్యను శ్రద్ధగా చదివితే ఉన్నత శిఖరాలను అధి రోహించే అవకాశం వస్తుందని తాళ్లరేవు లయ న్స్‌క్లబ్ అధ్యక్షుడు కొత్తూరు కాశీవిశ్వేశ్వ రుడు తెలిపారు. ఉప్పంగలలోని ఎస్‌టిపేట ప్రాథమిక పాఠశాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కైకవోలుకు చెందిన దాట్ల భాస్కరరాజు ఆర్థిక సహకారంతో విద్యార్థులకు బల్లలు, యానాంకు చెందిన ఏజేష్న భాస్కరాజు, పాతపుస్తకాలు, విద్యాసామగ్రి సమకూర్చారు. వీటిని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనాఽరాయణమూర్తికి అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతిని ధులు నడింపల్లి వినోద్, వేలూరి సూరిబాబు, నున్నా దత్తు, చోడే శ్రీనివాసు, మట్టపర్తి శ్రీనివాసరావు, మహాలక్ష్మి, సతీష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిఓ ఆధ్వర్యంలో వాహనాలు వేలం

పెద్దాపురం: కాకినాడ ఆర్‌టిఓ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం స్థానిక బైపాస్ రోడ్డులో నిబంధనలను అతిక్రమించిన 16 మోటారు వాహనాలను వేలంవేసినట్లు పెద్దాపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పద్మాకర్ తెలిపారు. ఈ రోజు జరిగిన వేలంపాటలో 15 ఆటోలు, 1 మోటారు సైకిలు ఉండగా 36 మంది పాటదారులు పాల్గొనినట్లు తెలిపారు. ఈ పాట ద్వారా 174400 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈ వేలంపాటలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆమోష, సిబ్బంది సత్యప్రసాద్ పాల్గొన్నారు.

# ఆర్‌బిఎస్‌కె ఫార్మాసిస్టుల ధర్నా విధుల్లోకి తీసుకోవాలంటూ డిమాండ్



కాకినాడ : రాష్ట్రీయబాల స్వస్థ్య (ఆర్‌బిఎస్‌కె) ఫార్మాసిస్టులను విధులలోకి తీసుకోవాలని కోరుతూ సెలక్ట్ ఫార్మా సిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. తమను ఆర్‌బిఎస్‌కె రిక్రూట్‌మెంట్2016 మెరిట్ నుండి ఎంపిక చేసి నియామక పత్రాలు ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేసారు. దాదాపు 2 సంవత్సరాల నుండి తమకు ఉద్యోగాలు ఇవ్వకపోగా... ఉన్న ఉద్యోగాలు ఊడ గోడుతున్నారన్నారు. ఫార్మాసిస్టుగా ఉద్యోగం చేసుకొంటున్న తమను రిలీవ్ చేసి ఇప్పటి వరకు ఇవ్వకుండా రోడ్డున పడేసారని ఆవేదన వ్యక్తం చేసారు. వెంటనే తమను విధుల్లోనికి తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె రిక్రూట్ మెంట్ 2016 సెలక్ట్ యూనియన్ నాయకులు కె. ఆదిలక్ష్మి, డి.శ్రీనివాసరావు, డి.శ్రీధర్, పి.సత్యనారాయణ, కె.సూర్యదుర్గ, పి. వెంకటేష్, బి.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలామ్ వర్ధంతి

రావులపాలెం: తన జీవితకాలం విద్యార్థులతోనే ఉండి విద్యార్థి అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం అని ఎమ్‌పిపి కోట చెల్లయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి డా॥ ఎ.పి.జె. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఎమ్‌పిపి కోట చెల్లయ్య మాట్లాడుతూ అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఒక మహోన్నత వ్యక్తి అని నేటి యువత అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్యవర్మ, ఎమ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, పర్యవేక్షకులు, ఉపాధి హామీ కూలీలు, వర్కర్లు, ఎమ్‌పిడిఓ వై ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

జీవీయంసీ 52వ వార్డులో

# జనసేనపార్టీలో చేరిన మహిళలు



గాజువాక: జీవీయంసీ 52వ వార్డులో జనసేనపార్టీ నాయకు తిప్పల రమణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సుమారు 100మంది మహిళలు జనసేనపార్టీలో చేరారు. జనసేనపార్టీలో చేరిన మహిళలకు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా తిప్పల రమణారెడ్డి మాట్లాడుతూ ఏపీ అభివృద్ధి చెందాలంటే జనసేనపార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. మహిళలు, మేధావులు, విధ్యార్థులు, జనసేనపార్టీపై మొగ్గుచూపుతున్నారని, అందుకు గలకారణం పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ యొక్క నిజాయితీ, ప్రజలపట్ల ఆయనకు గల అభిమానమని, ఏదైనా చేయగలడు అనే నమ్మకమేనని అన్నారు. ప్రస్తుతం రాజకీయ పార్టీల పరిస్థితి అత్యంత నీఛస్థితిలో ఉందని, నిజాయితీ గల నాయకులే కరువని, ఈ సమస్యలను అధిగమించి పారదర్శక పాలన రావాలంటే ఏపీలో జనసేనపార్టీకి అధికార పగ్గాలందించవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణకు ఇంటర్వ్యూలు



యానాం: జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా వివిధ చేతి వృత్తులలో శిక్షణ కొరకు మహిళలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారి కార్మిక కుట్టు శిక్షణా కేంద్రం అధికారుల సమక్షంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యే శ్వరరావు అధ్యక్షతన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. క్వాయర్, ఎంబ్రా యిడర్, పీచు అల్లికలు, టైలరింగ్, చేతి వృత్తుల కోర్సులలో అర్హులైనవారిని ఎంపికచేసేందుకు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు.

నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి వందలాది మంది మహిళలు ఈ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు.

# సమస్యలు ఫుల్ - సిబ్బంది నిల్

## పెద్దాపురం పురపాలనలో సర్ది చెప్పడమే పరిష్కారం

పెద్దాపురం: పెద్దాపురం పట్టణంలో 28 వార్డులుండగా ప్రతిరోజు పలు సమస్యపై ఫిర్యాదులు చేస్తుంటారు వీటిలో ఆస్తి, ఖాళీ స్థలాలు, భవన అనుమతులు, జనన- మరణ కుళాయి కనెక్షన్లు కొరకు ప్రజలు ప్రతిరోజు కార్యాలయానికి వస్తూ ఉంటారు. సగటున రోజుకు 100 మంది వస్తే పేరుకు పౌరసేవా కేంద్రం అనే బోర్డు తప్ప సిబ్బంది ఉండరు. సమస్యలతో వచ్చిన ప్రజలకు ఎవరిదగ్గరికి వెళితే సమస్య పరిష్కారం అవుతుందో తెలియక గంటల తరబడి నిరీక్షిస్తుంటారు. అడిగితే జవాబు చెప్పేనాధుడు లేడు కాలక్షేపం కొరకే కార్యాలయానికి వస్తున్నట్లుగా ఉందని అంటున్నారు. కార్యాలయం ప్రవేశ ద్వారం వద్ద వాహనాలు నిలుపరాదని బోర్డు, ఒక మహిళా కాపలా ఉంటుంది అయినా ఒక్క అంగళం కూడా ఖాళీ లేకుండా వాహనాలు ఉంటాయి. ఈ విషయంపై అధికారులను ప్రశ్నిస్తే, నవుతూ, వ్యంగంగా నచ్చచెప్పడం అందర్నీ ఆశ్చర్యపరుస్తుందని కార్యాలయానికి వచ్చేవారు నవ్వుకుంటున్నారు.

# బోగస్ ధృవీకరణ పత్రాలు జారీపై

## జె.సి. శర్మ రెవెన్యూ అధికారులతో సమావేశం



విశాఖపట్నం: జిల్లాలో బోగస్ ధృవీకరణ పత్రాలు జారీ చేయకుండా జిఒలో గల నియమ నిబంధనలను పాటించాల్సిందిగా ఒన్ మాన్ కమిషన్ ఆన్ ఎస్ సి లిస్ట్ ఇన్ ఎ పి సభ్యులు జె.సి శర్మ రెవెన్యూ అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేడా/బుడగ జంగం కులానికి సంబంధించి జిల్లాలో వారి ఉనికి వివరాలను తెలుసుకోవడానికి రావడం జరిగిందన్నారు. అందలో భాగంగా ఉదయంపెందుర్తి, సబ్బవరం మండలాలలో పర్యటించి అక్కడి ప్రజలు మరియు అసోసియేషన్‌లతో మాట్లాడి వారి నుండి వినతులను స్వీకరించడం జరిగిందన్నారు. అదేవిధంగా మండల తాహిల్దార్లు, ఆర్ డి ఒ లు కులదృవీకరణ పత్రాలను ఏ విదివిధానాలను బట్టి మంజూరు చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిఒలో ఉన్న నిబంధనల మేరకు చర్యలు తీసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సర్టిఫికెట్‌ల జారీపై సలహాలు, సూచనలను అడిగి తెలుసుకున్నారు. బోగస్ సర్టిఫికెట్‌లపై కోర్టులో దాఖలైన పిటిషన్‌లు, కేసుల సంబంధిత వివరాలు చేపట్టిన చర్యలపై చర్చించారు. అనంతరం షెడ్యూల్డు కులాలు, బుడగజంగాల అసోషియేషన్‌ల ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని వినతులను స్వీకరించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి రమణమూర్తి, డిఎసఎడిఒ రామారావు, ఆర్‌డిఒలు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, సంక్షేమశాఖల అధికారులు, మండల తాహిసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా ఎస్పీ ఏసుబాబుకు ఉత్తమ అవార్డు



అమలాపురం : విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్న ప్రకాశం జిల్లా ఎస్పీ పి.గన్నవరం మండలం నరేంద్రపురం గ్రామానికి చెందిన భూసారపు సత్యఏసుబాబు తెలుగు రాష్ట్రాల నుంచి బెస్ట్ ఎక్సెలెంట్ ఫెర్ఫామెన్స్ అవార్డును అందుకున్నారు. విజయవాడ అమరావతిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఏసుబాబు ఈ అవార్డుతో పాటు సత్కారం పొందారు. ఈ విషయాన్ని ఏసుబాబు తండ్రి వెంకటేశ్వరరావు విలేఖర్లకు తెలిపారు. ఎస్పీ ఏసుబాబు ఇటీవల జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకమైన ఫిక్కీ అవార్డును అందుకున్నారు. ప్రకాశం జిల్లా పోలీసు శాఖలో నేరచరితులు, రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా పెట్టే ఈ-వెరిఫై అనే నెట్‌వర్క్‌ను రూపొందించిన ఏసుబాబుకు పిక్కీ అవార్డు లభించింది. అలాగే ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఇటీవల ప్రతిష్టాత్మకమైన ఎఫ్ఐసిసిఐ అవార్డును కూడా ప్రదానం చేసారు. ఎస్పీ ఏసుబాబుకు అవార్డు రావడం పట్ల పి.గన్నవరం ఎమ్మెల్యే పులపర్తి నారాయణ మూర్తి, టిటిడి బోర్డు సభ్యులు డొక్కా నాధ్‌బాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు నామన రాంబాబు, ఎంపీపీ సంసాని లక్ష్మీగౌరి పెద్దిరాజు, వైసిపి కో ఆర్డినేటర్ కొండేటి చిట్టిబాబు తదితరులు హర్షం వ్యక్తంచేసారు.

## సంక్షేమ పధకాలలో భాగంగా గృహ నిర్మాణానికి
# అత్యధిక ప్రాధాన్యత



భీమునిపట్నం : భీమిలి జోన్ సంగివలసలో ఏపి టిడ్కో హౌసింగ్ నిర్మాణానికి మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని ప్రతీ నిరుపేదలకు గృహ సౌకర్యం కలిప్పించే లక్ష్యంగా పనిచేస్తున్నాదాని,సంక్షేమ పధకాలలో బాగంగా గృహ నిర్మాణానికి అత్యధిక ప్రాదాన్యత కలిపిస్తూ ఇల్లు లేని ప్రతీ నిరుపేద కుటుంబానికి ఇల్లు నిర్మించడం జరుగుతున్నాడదని అందులో బాగంగా సంగివలసలో గ్రూప్ గృహ లను టాటా మరియు ఎల్ ఎండ్ టి ద్వారా సంస్థల ద్వారా సుమారు 432 ఇల్ల నిర్మాణాలను చేపెట్టడం జరుగుతుందని అయనా అన్నారు . ఈ కార్యక్రమంలో భీమిలి నియోజ కవర్గ ఇన్చార్జి శ్రీ విజయ్ బాబు, ఏఎంసీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు గారు, భీమిలి మండల ఎంపీపీ యరబాల కృష్ణ వేణి అనిల్ ప్రసాద్ గారు,తెలుగుమహిళా అద్యుక్షురాలు కురిమినలీలావతి ,జహానారా భీమిలి మండల పార్టీ ప్రెసిడెంట్ డి ఏ ఎన్ రాజు భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు, తగరపువలస డివిజన్ ప్రెసిడెంట్ కొప్పల రమేష్,కొప్పల్ ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సింహగిరి ప్రదిక్షణ
## అప్పన్నకి చివరివిడత చందన సమర్పణ



సింహాచలం : సింహగిరీశుడు సింహాద్రినాథుని గిరిప్రదిక్షణ భారీ జనం హాజరుకాగ హరినామసంకీర్తనలనతో 32 మైళ్ళ ప్రదిక్షణ ఘణంగా ముగిసింది ఎప్పు డులేనివిధంగా భారీగా భక్తజనం ఈ ప్రదిక్షణలో పాల్గొన్నారు అధికారుల అంచనాప్రకారం సుమారు 10 లక్షల మంది జనాభా పాల్గొన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకున్న ప్రశాంతంగా ప్రదిక్షణ ముగియటంతో దేవస్థానం అధికారులు పోలీస్ శాఖ అధికారులు ఊపిరిపీల్చుకున్నారు .ఆలయం చుట్టూ ప్రదిక్షణ చేసే భక్తులకు ఏర్పాట్లు బాగానే చేసిన ఆలయం బయటనుంచి మరియు ఉత్తర రాజగోపురం వద్ద ఏర్పాటుచేసిన వుడ్ బ్రిడ్జి దగ్గర కొందరు పెద్దలు ఇబ్బంది పడ్డారు .అప్పన్న స్వామికి నాల్గవ విడత మరియు చివరివిడత చందన సమర్పణ కార్యక్రమంలో భాగంగా స్వామి వారిని సుప్రబాత సేవతో మెల్కొల్పి ప్రత్యేక పూజలు అనంతరం ముందుగా సిద్దంచేసిన సుగంధ ద్రవ్య వనమూలిక మిలిత చందనం ను వైదికులు అర్చకస్వాములు స్వామికి సమర్పించగా స్వామి పౌర్ణమి చంద్రునివలె నిండుగా భక్తులకు దర్శనం ఇచ్చారు

## గెలిచిన ఇమ్రాన్.. కానీ పొత్తు తప్పదు
### మ్యాజిక్ ఫిగర్ చేరుకోని పీటీఐ



దిల్లీ: పాకిస్థాన్ జాతీయ ఎన్నికల్లో మాజీ క్రికెటర్ ఇమ్రాన్ ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్(పీటీఐ) పార్టీ విజయం సాధించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. విడుదలైన ఫలితాల ప్రకారం పీటీఐ ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సరైన సంఖ్యాబలం లేకపోవడంతో ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈరోజు ఉదయం పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ వెల్లడించిన ఫలితాల ప్రకారం.. పీటీఐ పార్టీ 110 స్థానాల్లో విజయం సాధించింది. 272 స్థానాల్లో ఎన్నికలు జరగగా 251 చోట్ల ఫలితాలు వెల్లడయ్యాయి. మిగతా చోట్ల లెక్కింపు కొనసాగుతోంది.

మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు చెందిన పీఎంఎల్ఎన్ పార్టీ 63 స్థానాల్లో గెలుపొందింది. బిలావల్ బుట్టో ఆధ్వర్యంలోని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ 42సీట్లు దక్కించుకుంది. 21 చోట్ల ఇంకా ఫలితాలు వెల్లడికాలేదు. వీటిలో కొన్ని స్థానాల్లో పీటీఐ ముందంజలో ఉంది. అయినప్పటికీ సొంతగా ప్రభుత్వం ఏర్పాటుకు కావాల్సిన 137 మ్యాజిక్ ఫిగర్ చేరుకోలేదు. దీంతో ఇమ్రాన్ ఖాన్ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే ఖాన్‌కు మద్దతిచ్చే పలు చిన్న పార్టీలు ఉన్నందున ప్రభుత్వ ఏర్పాటులో ఎలాంటి సమస్య ఉండదని భావిస్తున్నారు. పాక్ స్థానిక అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇమ్రాన్‌ఖాన్ పార్టీ దూసుకెళ్తోంది.

పీఎంఎల్ఎన్ పార్టీ బలమైన ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషిస్తుందని నవాజ్ షరీఫ్ సోదరుడు షాబాజ్ షరీఫ్ వెల్లడించారు. పాక్‌లో అధికారంలోకి రాబోతున్న నేపథ్యంలో ఇమ్రాన్ ఖాన్ గురువారం రాత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగించిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని పీఎంఎల్ఎన్ ఆరోపిస్తుండగా, ఆ ఆరోపణలపై దర్యాప్తు జరిపిస్తానని ఖాన్ వెల్లడించారు. భారత్, అఫ్గానిస్థాన్‌లో సంబంధాలు మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. పరస్పర లాభం ఉండేలా అమెరికాతో సంబంధాలు బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.

## ఓపెనర్‌గా రాహుల్‌కే అవకాశం ఇవ్వాలి



దిల్లీ: ఇంగ్లాండ్‌తో ఆగస్టు 1నుంచి ప్రారంభంకానున్న టెస్టు సిరీస్‌లో ఓపెనర్‌గా కేఎల్ రాహుల్‌కు అవకాశమివ్వాలని భారత మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు. టెస్టు సిరీస్ కోసం ప్రకటించిన జట్టులో శిఖర్ ధావన్, మురళీ విజయ్, కేఎల్ రాహుల్ రూపంలో ముగ్గురు ఓపెనర్లు ఉన్నారు. దీంతో ఓపెనర్‌గా ఎవరికి అవకాశమిస్తారా అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఓ క్రికెట్ ఛానల్ ఇంటర్వ్యూలో పాల్గొన్న గంభీర్.. టెస్టు సిరీస్‌లో మురళీ విజయ్‌కు తోడుగా కేఎల్ రాహుల్‌కు ఓపెనర్‌గా అవకాశమిస్తే బాగుంటుదని వెల్లడించాడు. అదేవిధంగా మూడో స్థానంలో టెస్టు స్పెషలిస్టు ఛతేశ్వర్ పుజారాకు మద్దతు పలికాడు. మరో ఓపెనర్ శిఖర్ ధావన్ ప్రదర్శన గురించి మాట్లాడుతూ..అఫ్గానిస్థాన్‌తో ఏకైక టెస్టు మ్యాచ్‌లో ధావన్ శతకం సాధించాడు. కానీ అదే ప్రదర్శనను అతను కొనసాగించాలి. కొన్నిసార్లు తడబడుతున్నట్లు కనిపిస్తున్నాడు.

ఈ నేపథ్యంలో మురళీ విజయ్‌తో కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్ ప్రారంభించాలని ఈ ఎడమ చేతి వాటం బ్యాట్స్‌మెన్ పేర్కొన్నాడు. ఇక మూడో స్థానంలో ఛతేశ్వర్ పుజారానే కీలకంగా రాణించగలడని గంభీర్ తెలిపాడు. ఈ ఏడాదిలో ఇదే ఇంగ్లాండ్ గడ్డపై కౌంటీల్లో ఆడిన ఛతేశ్వర్ పుజారా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకున్నా.. ఈ టెస్టు సిరీస్‌లో బ్యాటింగ్ లైనప్‌కు అతనెంతో కీలకం కానున్నాడంటూ విశ్వాసం వ్యక్తం చేశాడు.

## క్రీడాకారులను 'దేశం' ప్రోత్సహించడం లేదు
### క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే రోజా

నగరి: వైసీపీ ఎమ్మెల్యే రోజా శుక్రవారం నగరిలో క్రికెట్ ఆడారు. బాల్ బ్యాట్‌తో అదరగొట్టారు. నగరి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో వైస్సార్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ప్రారంభించారు. వైఎస్సార్ హయాంలో క్రీడలను ప్రోత్సహించారని, చంద్రబాబు మాత్రం క్రీడలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. జగన్ అధికారంలోకి వస్తే అంతర్జాతీయ స్టేడియంలు నిర్మిస్తామని రోజా పేర్కొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం కరువైందని అన్నారు. ఈ రోజుల్లో క్రీడల్లో ఎవరైనా పతకాలు సాధిస్తే చంద్రబాబు వారికి కోట్లాది రూపాయలు, ఉద్యోగాలు ఇస్తున్నారని, కానీ గ్రామాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అకాడమీలు పెట్టడం, ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడం లేదని... కానీ ఓలింపిక్స్‌ను అమరావతిలో చేయిస్తానని చెప్పడం హాస్యాస్పదమని రోజా విమర్శించారు.

## వైభవోపేతంగా గురు పౌర్ణమి



రావులపాలెం: కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో వేంచేసియున్న శ్రీ షిర్డిసాయి బాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం బాబా మూలవిరాట్‌కు విశేషంగా అభిషేకములు, అర్చన నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తులు క్యూలైన్లో స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం 9 గంట లకు వేద పండితులు పెడనసగంటి సీతారామ మూర్తి శర్మ అవధాని, ఆలయ అర్చకులు పాణంగిపల్లి జనార్ధన కేశవమూర్తి, సుర్శనం నరసింహాచార్యుల బ్రహ్మత్వంలో నాలుగు వందల మంది భక్తులచే సాయి సత్య వ్రతములు అత్యంత వైభవంగా, కన్నుల పండు గగా నిర్వహించారు. అనంతరం సాయి వ్రతం లో పాల్గొన్నా భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నింటికి ఆలయ కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, చిన్న కెవి, మల్లిడి కోటేశ్వరరెడ్డి, తేతలి భూపాలరెడ్డి, గొలుగూరి మణికంఠ రెడ్డి తదితరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



గురుపౌర్ణమి సందర్భంగా దసపల్లా హిల్స్‌లోగల సాయిసదన్‌లో విశేష కార్యక్రమాన్ని నిర్వహించారు. శేజ్ హారతి, పంచామృతా భిషేకం, అన్నాభిషేకం జరిపారు. ఈ విశేష కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం సుమారు ఆరు వేల మందికి అన్న ప్రసాదాన్ని వితరణ గావించారు.

### నవోదయకు ఊబలంక విద్యార్థి ఎంపిక

రావులపాలెం : ఇటీవల విడుదలైన 6వ తరగతి నవోదయ ప్రవేశ ఫలితాల్లో మండల పరిధి ఊబలంకకు చెందిన మేడపాటి భాస్కరరెడ్డి గారి మనవడు చి॥ భాస్కరరెడ్డి ఎంపికైనట్లు శ్రీసద్గురు నవోదయ అకాడమి ఉపాధ్యాయులు ఎమ్. రాఘవేంద్ర తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్ల విద్యార్థి తల్లిదండ్రులు మేడపాటి సుబ్బారెడ్డి, మేడపాటి సంధ్య, ఎమ్ఈఓ, చైతన్య స్కూలు యాజమాన్యం, చైతన్య స్కూలు టీచర్లు, కర్రి లచ్చారెడ్డిలు అభినందించారు.

## జనసేన బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి : రాధమ్మ



అమలాపురం : జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి బలోపేతానికి కృషిచేయాలని ఆ పార్టీ వీర మహిళా నాయకురాలు బండి రాధమ్మ, బండారు శ్రీనుబాబులు పేర్కొన్నారు. కొత్తపేట గ్రామంలో జనసేన సభ్యత్వ పార్టీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ప్రజా సేవా లక్ష్యంగా పనిచేయాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమస్య ఉన్నచోట జైనసన్యం ప్రత్యక్షం అవుతుందని, ప్రజా పోరాటంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జనసేన లక్ష్యాలను తుచ తప్పకుండా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నామన్నారు. పాలక ప్రభుత్వం అలాగే ప్రతిపక్షం కూడా సంక్షేమాన్ని విస్మరించి మాయ చేస్తున్నాయని ఆరోపించారు. మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా యువత పనిచేయాలని సామాజిక వేత్త , జనసేన వీర మహిళా నాయకురాలు బండి రాథమ్మ అన్నారు. కొత్తపేట మండలం కొత్తపేట గ్రామంలో శుక్రవారం జనసేన సభ్యత్వ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బండి రాధమ్మ, బండారు శ్రీనుబాబులు పూలమాలలువేసి నివాళుల్పించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు చిక్కం శివాజీ నాయుడు, బండారు నాగేశ్వరరావు, నామాడి శివాజీ, నేదునూరి నాగరాజు, డిఎస్‌పి నాయుడు, షేక్ సలీం, సలాది సత్యప్రసాద్, నిమ్మకాయల సాయి, గవర బాబి, గొలకోటి రామకృష్ణ, గవర మణికంఠ, రామకృష్ణ, బండారు చరణ్, తదితరులు పాల్గొన్నారు.

### సబ్బవరంలో
# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు





సబ్బవరం : సబ్బవరంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిఆయి. మండల కేంద్రంలో ఉన్న షిర్డీ సాయి దేవాలయంలో శుక్రవారం పూజలు జరిగాయి. భక్తులు ఉదయం 6 గంటల నుండి క్యూలో నిల్చున్నారు. కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. దంపతులకు ఒక్కొక్కరికి అభిషేకాలు జరిపించారు. భక్తులు భక్తిభావంతో స్వామి వారిక పూజలు జరిపారు. స్వామి వారి గుండి నుండి స్వామి వారిని సాయి పల్లకిలో ఊరేగింపుగా జోడుగుళ్ళ పాలెం వరకు, అక్కడ నుండి మూడురోడ్ల కూడలి వరకు పురవీధుల్లో ఊరేగించారు. స్వామివారి గుడి వద్ద తీర్థ ప్రసాదాలు విరివిగా పంచిపెట్టారు. మధ్యాహ్నం భారీ అన్న సంతర్పణ జరిగింది. ఉదయాన్నే స్వామి వారి గుడి దరి సాయినాధుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కర్రి బాబు, గెడ్డం దుర్గారావు, టి.శేఖర్, పట్నాయిక్, భక్తబృందం తదితరులు పాల్గొన్నారు.

## "షేపింగ్ ఫ్యూచర్ సప్లై ఫర్ బిజినెస్ ఎక్సలెన్స్"
### సమావేశాన్ని ప్రారంభించిన ఉక్కు సియండి



గాజువాక: విశాఖపట్నంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెటీరియల్స్ మేనేజ్మెంట్ (ఐఐఎంఎం) ఆధ్వర్యంలో 'షేపింగ్ ఫ్యూచర్ సప్లై చైన్ ఫర్ బిజినెస్ ఎక్సలెన్స్' అనే అంశంపై కార్య క్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఆర్ఐఎన్ఎల్ విశాఖ ఉక్కు సంస్థ సి.యం.డి రేచౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లా డుతూ షేపింగ్ ఫ్యూచర్ సప్లై ఫర్ బిజినెస్ ఎక్సలెన్స్, ఇండస్ట్రీయల్ 4.0 అవకాశాలు, సవాళ్ళను ఎమర్జింగ్ ఇన్నోవేటివ్ టెక్నాలజీతో ఎదుర్కోనవలసి ఉంటుందని అన్నారు. సంస్థల ప్రయోజనంకోసం గుడ్ సప్లై చైన్ పద్దతులు ఎంతైన అవసరమన్నారు. అనంతరం ఐఐఎంఎం వ్యవస్థాప సభ్యులు సి.ఎస్.ఎన్ రాజు, మాజీ కార్యనిర్వాహన అధికారి(కమర్షియల్ స్టీల్‌ప్లాంట్) జి.ఎస్.రెడ్డి, మాజీ జి.యం. ఐఐఎంఎం కోర్సు డైరెక్టర్ లను ఐఐఎంఎం జాతీయఅద్యక్షులు వి.కె.ప్రవిరాజ్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఐఐఎంఎం సభ్యులు ఎ.కె.సింఘ్, ఐఎంఎం చైర్మన్ ఎవిరాజేంద్రకుమార్ కార్యదర్శి (వైజాగ్ ఐఐ ఎంఎం)జిపియస్ రావ్ ఐఐఎంఎం ప్రతినిధులు జి.కె.సింఘ్, కె.ఆర్.మండల్, పి.మహేంద్రకుమార్, యన్.ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.

# గురోపదేశం లేనిదే ఏదీ సిద్ధించదు

- గురువే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు
- ఏపీ నా జన్మభూమి, ఋషీకేశ్ నా ఆత్మభూమి
- గురువు జ్ఞానాన్ని ప్రబోధిస్తాడు
- దీంతో భగవంతుని ఉపాసన సాధ్యం
- విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి

ఋషీకేశ్ : గురువు జ్ఞానాన్ని ప్రబోధిస్తే దానితో మనం ధ్యానాన్ని చేయడానికి అర్హత సాధిస్తామని షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా మహా స్వామి వారికి శిష్యులు గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. తొలుతగా మహాస్వామి వారు గంగానదిలో స్నానమాచరించి తన చాతుర్మాస్య దీక్షను ప్రారంభించారు. సెప్టెంబర్ 25 వరకు ఈ దీక్షను కొనసాగిస్తారు. గోపూజ, లక్ష్మీగణపతి హోమం తరువాత స్వామి వారు దీక్షను ప్రారంభించారు. ముందుగా గురువు, శ్రీ చంద్రమౌళీశ్వరులను పూజించారు. ఈ సందర్భంగా మహాస్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నా పుట్టినిల్లయితే ఋషీకేశ్ నా ఆత్మభూమి అంటూ నా చిన్నవయసులో ఋషీకేశ్‌నుంచి హిమాలయాలకు వెళ్తున్నపుడు ఎంతోమంది మహాత్ములు, జ్ఞానులు, తపోసంపన్ను లను తారసపడ్డారని అన్నారు. గురుపౌర్ణమితో పాటు సంపూర్ణ చంద్రగ్రహణం కలిసి రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.



వచ్చే సంవత్సరం నుంచి ఉత్తర పీఠాధిపతి కూడ ఈ చాతుర్మాస్య దీక్షలలో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు డి. నరసింహారెడ్డి, పి. సన్యాసిరావు, రొబ్బి శ్రీనివాస్, ధర్మాధికారి జి. కామేశ్వరరావు, ఆస్థాన పండితుడు కృష్ణ శర్మ, రాఘవరావు మరియు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విరివిగా పాల్గొన్నారు.



విశాఖపట్నం మహా నగరంలో ఈస్ట్‌పాయింట్ కాలనీలో సర్వాంగసుందరంగా అలరించిన సాయిబాబా విగ్రహం. అనంతరం భక్తులు దర్శనం చేసుకున్నారు.

# కిలో రూపాయికే చిరు ధాన్యాలు

- ప్రజల ఆరోగ్యమే దేశానికి ముఖ్యం
- రాగులు, జొన్నలు, సజ్జలు 1నుంచి పంపిణీ
- చౌక ధరల దుకాణాలలో సిద్ధం
- డీలర్లకు పంపిణీపై అవగాహన కార్యక్రమాలు
- పట్టణంలో తనిఖీలు ముమ్మరం
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



విశాఖపట్నం : సామాన్యునికి అవసరమైన సౌకర్యాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలు తదితర చిరుధాన్యాలు ప్రతీ రేషన్ డిపో నుండి సరఫరా చేయాలని డీలర్లను ఆదేశించారు. కార్డుదారులందరికీ బియ్యానికి బదులుగా వీటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కిలో ఒక్క రూపాయికే వీటిని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. డిమాండ్‌ను బట్టి దీనిని ఇంకా పెంచడం జరుగుతుందన్నారు. ఆహార సరఫరా విషయమే కాకుండా తూనికలు, కొలతల శాఖ అధికారులతో కలిసి దాడులు నిర్వహించారు. విస్తృత తనిఖీలో భాగంగా గ్యాస్ సిలెండర్ల బరువు, పెట్రోల్ బంక్‌లపై దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా అవకతవకలకు పాల్పడుతున్న నాలుగు పెట్రోల్ బంక్‌లను సీజ్ చేయడం జరిగిందన్నారు. అలాగే అధిక ధరలకు విక్రయిస్తున్న దుకాణాలపై కూడా దాడులు కొనసాగించారు. తినుబండారాల విషయంలో ఎంఆర్‌పి రేట్లకన్నా ఎక్కువ ధరకు విక్రయించొద్దని హెచ్చరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపడ తున్న అన్నా క్యాంటీన్లు విజయ వంతంగా నడపబడు తున్నాయని, త్వరలోనే వీటిని గ్రామీణ ప్రాంతాలలో కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

**డయల్ 1100 పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి**

ఎంఆర్‌పి ధరలకంటే అధిక ధరలకు సరకులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎవరయినా అలా విక్రయిస్తే వెంటనే 1100కు ఫోన్ చేస్తే తాము స్పందించి అకస్మాత్తుగా దాడులు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఒక పోస్టరును విడుదల చేశారు. దీనిని అన్ని దుకాణాలు, షాపుల వద్ద ప్రదర్శనకు ఉంచుతామన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

**పెట్రోలు బంక్‌ల ఆకస్మిక తనిఖీ**

శుక్రవారం ఉదయం సీతమ్మధార రైతు బజార్ ఎదురుగా గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌ను మంత్రి పుల్లారావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

కొలతలలో అవకతవకలను గ్రహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిబంధనల ప్రకారం అన్ని పెట్రోల్ బంక్‌లపై తనిఖీలు నిర్వహిస్తామన్నారు. వినియోగదారులకు సక్రమంగా వాహనాలకు తగిన పెట్రోలును ఇవ్వాలని తెలుపుడు జేస్తూ పెట్రోల్ బంక్ యజమానులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ జి. రవిబాబు, లీగల్ మెట్రాలజీ ఐజి దామోదర్, జాయింట్ కంట్రోలర్ రంగనాథ స్వామి, పౌరసరఫరాల శాఖ అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

# జూనియర్ ద్రవిడ్ ఆల్‌రౌండ్ షో

## - జట్టు విజయంలో కీలకపాత్ర.. - 51 పరుగులు.. 3 వికెట్లు



బెంగళూరు: మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందుల్కర్ తనయుడు అర్జున్ గురించి గత వారం చదివాం. అండర్-19 క్రికెట్‌లో తొలిసారి భారత్ తరపున ఆడిన అర్జున్ వేసిన రెండో ఓవర్లోనే వికెట్ తీశాడు. ఆ తర్వాత బ్యాట్‌తో మాత్రం నిరాశ పరిచాడు. పరుగుల ఖాతా తెరవకుండానే వెనుదిరిగాడు. మరో మాజీ క్రికెటర్ వారసుడు ఇప్పుడు విశేషంగా రాణిస్తున్నాడు. అతడు మరెవరో కాదు భారత మాజీ క్రికెటర్ రాహుల్ ద్రవిడ్ తనయుడు సమిత్ ద్రవిడ్. 12 ఏళ్ల సమిత్ ఆల్‌రౌండర్‌గా రాణిస్తూ ఇప్పటికే ఎన్నోసార్లు వార్తల్లోకి ఎక్కాడు.

తాజాగా కొట్టొనియాన్ షీల్డ్ అండర్-14 పోటీలను నిర్వహించారు. ఇందులో మాల్యా అదితి ఇంటర్నేషనల్ స్కూల్‌కు ప్రాతినిధ్యం వహించాడు సమిత్. అటు బ్యాట్‌తోనూ.. ఇటు బంతితోనూ రాణించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో కేంబ్రిడ్జ్ పబ్లిక్ స్కూల్‌తో జరిగిన మ్యాచ్‌లో సమిత్ జట్టు 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 51 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన సమిత్ తొమ్మిది పరుగులిచ్చి మూడు వికెట్లను దక్కించుకున్నాడు. అండర్-14 బీటీడబ్ల్యూ కప్ టోర్నీలో శతకం సాధించడంతో సమిత్ తొలిసారి వార్తల్లోకి ఎక్కాడు.

క్రికెటర్‌గా ఎన్నో ఏళ్లపాటు సేవలు అందించిన ద్రవిడ్ ప్రస్తుతం అండర్-19, భారత్-ఎ పురుషుల జట్లకు కోచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే.


## జిఎస్‌టి క్రింద తగ్గిన ధరలు

ప్రభుత్వము వారు 27.07.2018 నుంచి జిఎస్‌టి కౌన్సిల్ సిఫార్సు మేరకు 100కు పైగా ఉత్పత్తుల జిఎస్‌టి ధరలను తగ్గించారు. ఉత్పత్తుల జాబితా URLS:goo.gl/9kTw7y & goo.gl/hvA6iy. లభిస్తుంది.

జిఎస్‌టి ధరలు తగ్గించబడ్డాయి



లాభ వ్యతిరేక

పద్ధతులతో వినియోగదారులకు

ప్రయోజనము



వినియోగదారులకు

జిఎస్‌టి క్రింద వస్తువులు మరియు సేవల అతి తక్కువ ధరల ప్రయోజనాన్ని వినియగదార్లకు చేకూర్చడానికి హామీనిచ్చేందుకు ప్రభుత్వం నిబద్ధత కలిగి ఉంది.

జాతీయ అక్రమ లాభార్జన వ్యతిరేక సాధికార సంస్థ వినియోగదారుల ప్రయోజనాన్ని సంరక్షిస్తోంది. అది దిగువ విధంగా ఉత్తర్వులు చేయవచ్చును:

- ధరలలో తగ్గింపు
- జరిమానా విధింపు
- స్వీకర్తకు 18% వంతున వడ్డీతో మొత్తాన్ని వాపసు చేయకపోవడం
- సరఫరాదారుని నమోదు రద్దు చేయటం

అక్రమ లాభార్జన యావత్ భారతదేశంలో ఉన్నట్లయితే అక్రమ లాభార్జన వ్యతిరేక స్టాండింగ్ కమిటీ సమక్షంలో లేదా అక్రమ లాభార్జన స్థానిక స్వభావం కలిగి ఉన్నట్లయితే రాష్ట్ర స్థాయి స్క్రీనింగ్ కమిటీల సమక్షంలో ప్రభావానికి గురి అయిన వినియోగదారులు దరఖాస్తు దాఖలు చేయవచ్చును.

సంప్రదించు వివరాలు

అక్రమ లాభార్జన వ్యతిరేక స్టాండింగ్ కమిటీ
2వ అంతస్తు, భాయి వీర్‌సింగ్ సాహిత్య సదన్, భాయి వీర్‌సింగ్ మార్గ్,
గోలే మార్కెట్, న్యూఢిల్లీ-110001, టెలిఫోన్ నెం. : 011-23741537,
ఫ్యాక్స్ నెం. : 011-23741542, ఇ-మెయిల్: anti-profiteering@gov.in

అక్రమ లాభార్జన వ్యతిరేక రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీలు
అక్రమ లాభార్జన వ్యతిరేకతపై రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీల సంప్రదించు వివరాలు
URL:goo.gl/aLPqmA

davp 15502/13/0024/1819

NAA ఆన్‌లైన్ ఫిర్యాదు సదుపాయం www.naa.gov.in లో లభిస్తుంది

సరళమైన 3 చర్యలు - నమోదు, లాగాన్, ఫిర్యాదు

జిఎస్‌టి - ఉత్తమమైన మరియు సరళమైన పన్ను

ఫిర్యాదుల సులువైన ఆన్‌లైన్ ట్రాకింగ్

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ &
రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల వాణిజ్య పన్నుల శాఖలు
www.cbic.gov.in, www.cbec-gst.gov.in

ఏదేని జిఎస్‌టి సంబంధిత విచారణ కోరకు @askGST_GoI మాకు ట్వీట్ చేయండి.


VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com